


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 318 | ది. 18-2-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# రేవంత్ 'కుర్చీ'పై కన్నేసింది ఎవరు?



"వినే వాళ్ళ కన్నా చెప్పే వాళ్ళు ఎక్కువయ్యారు.పైగా నా కుర్చీపైనే కొంతమందికి ఆశ.నేనొక కుర్చీపై కూర్చొని ఎదురుగా మరో కుర్చీ చూపి కూర్చోమని చెబితే కొందరు వినే పరిస్థితిలో లేరు.అయితే నా పక్కనే కుర్చీ వేసుకొని కూర్చొవాలనుకునే వారు,లేదా నా కుర్చీపైనే మరొక కుర్చీ వేసుకొని కూర్చోవాలనుకుంటున్నవాళ్ళు కనిపిస్తున్నారు"! అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 15 న ఢిల్లీ మీడియా ప్రతినిధులతో మాటా మంతీలో ఆవేదన వ్యక్తం చేశారు.

**హైదరాబాద్,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** రేవంత్ లేకపోతే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది కాదు.బి.ఆర్.ఎస్. ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకతను తనకు అనుకూలంగా మలుచుకోవడంలో రేవంత్ విజయం సాధించారు.ఆయన పీసీసీ అధ్యక్షుడు కాగానే కేసీఆర్ హయాంలో జరిగిన అనేక వ్యవహారాలపై కూపీ లాగి,సమస్త సమాచారాన్ని తన దగ్గర పెట్టుకున్నారు.రేవంత్ ను మేము తక్కువ అంచనా వేసాం. రేవంత్ కాకుండా మరొకరు ఎవరైనా సీఎం అయి ఉంటే ఆరు నెలల్లోనే ప్రభుత్వం కుక్కలు చింపిన విస్తరి అయ్యేది"! అని బిఆర్ఎస్ పార్టీకి చెందిన అత్యంత కీలక నాయకుడు ఒకరు కొద్ది రోజుల కిందట అదే ఢిల్లీ మీడియాతో మాటా మంతీలో అన్నారు.ఆ కీలక నేత ఎవరో ఊహించడం కష్టమేమీ కాదు.పైగా ఇదంతా పత్రికలలో రాయకూడదని కూడా ఆ నేత విజ్ఞప్తి చేసినట్టు ఢిల్లీ సీనియర్ జర్నలిస్టు చెప్పారు. రేవంత్ చేసిన వ్యాఖ్యలకు, బిఆర్ఎస్ 'కీలక' నేత వ్యాఖ్యలకు ఖచ్చితంగా లింకు ఉన్నది.'మాకు దక్కనిది మరొకరికి దక్కకూడదు' అనే ధోరణితో కొందరు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ పై అసూయా ద్వేషాలతో లోలోపల రగిలిపోతున్న ఇద్దరో,ముగ్గురో ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు గూఢచారి వర్గాలకు ఉప్పందింది. వాళ్ళు, కూర్చున్న కొమ్మను నరుక్కుంటే ఏమి జరుగుతుందో తెలియని మూరు?లు కాదు.అయినా సరే,కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాల కన్నా వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చే వ్యక్తులు,శక్తులు, గ్రూపులు కాంగ్రెస్ లో తక్కువేమీ లేవు.కానీ పదేండ్ల తర్వాత అధికారంలోకి వచ్చినప్పుడు దాన్ని సుస్థిరంగా నిలబెట్టుకోవడం, 2028 ఎన్నికల్లో తిరిగి గెలుపొందాలన్న పట్టుదల చాలా మంది కాంగ్రెస్ పార్టీలో కానరావడం లేదు.అందుకే ఏ విషయాన్నయినా తేలిగ్గా తీసుకుంటున్నారు.రేవంత్ రెడ్డిని బిఆర్ఎస్,బీజేపీ నాయకులు నిత్యం దూషిస్తుండగా కొందరు 'చోద్యం' చూస్తున్నారు.మరికొందరు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.

**2018,2023 ఎన్నికలకు ముందు,'ఎవరెవరు'..**ఎర్రవెల్లి ఫార్మ్ హౌజ్ తో టచ్ లో ఉన్నారో,కేటీఆర్ తో ఢిల్లీ,హైదరాబాద్ ఎయిర్పోర్ట్ విఐపి లాంజ్ లలో ముచ్చట్లు పెట్టారో రాహుల్ గాంధీ దగ్గర పక్కా సమాచారం ఉన్నదని ఏఐసీసీ వర్గాలు తెలిపాయి.రేవంత్ కు పార్టీలో ప్రాధాన్యం పెరుగుతున్న కొద్దీ 'పాత కాంగ్రెస్','తెలుగుదేశం కాంగ్రెస్ ' అంటూ ఒక వివాదానికి మూడేండ్ల కిందటే పురుడుపోసిన సదరు 'సీనియర్ నేతల' వెనుక ఎర్రవెల్లి డైరెక్షన్ ఉన్నట్టు అప్పట్లోనే విమర్శలు వచ్చాయి.కేసీఆర్ అధికారంలోకి వస్తేనే బాగుంటుందని బిఆర్ఎస్ నాయకులు మాత్రమే అనుకుంటూ ఉన్నారని అనుకోవడం పొరబాటు.వారితో పాటు రేవంత్ రెడ్డి పట్ల అసంతృప్తి ఉన్న కొందరు సీనియర్లు ఉన్నారనే ప్రచారం ఢిల్లీ దాకా చేరింది.కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగే ముఖ్యమైన నిర్ణయాలు,రేవంత్ ఆలోచన సరళి,వ్యూహరచనను ప్రత్యర్థులకు చేరవేసే 'ఉత్తమ నాయకుల' బ్యాచ్ ఉన్నట్టు తెలియవచ్చింది.

**బిఆర్ఎస్ కీలక నాయకుడు..** ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు ఆయన మనసులో మాట అయినా,అయిష్టంగానే నిజాన్ని అంగీకరించినా అటువంటి 'విక్రమార్కులు' కాంగ్రెస్ పార్టీలో లేకపోవడం ఆ పార్టీ దురదృష్టం.రేవంత్ రెడ్డి కనుక ముఖ్యమంత్రి కాకపోయి ఉంటే కాంగ్రెస్ పార్టీ 'కుక్కలు చింపిన విస్తరి'వలె మారిపోయేదనడంలో సందేహం లేదు.సీఎం పదవి రేవంత్ రెడ్డికి ఆయాచితంగా వచ్చిందేమీ కాదన్న సంగతి సోకాల్డ్ 'సీఎం కాగల అర్హతలు' ఉన్నట్టు భావిస్తున్న నాయకులకు కూడా తెలుసు.రేవంత్ సీఎం కాకుండా ఉండేందుకు వాళ్ళు ఎన్ని ప్రయత్నాలు చేశారో,'ప్రత్యర్థి' రాజకీయపక్షం కోరికను నెరవేర్చడానికి,ఎన్ని పాట్లు పడ్డారో రాహుల్ గాంధీకి,కేసీ.వేణుగోపాల్ కూ,ఇతర ఏఐసీసీ ముఖ్యులకూ తెలుసు.

**ఆ ప్రయత్నాలన్నింటినీ భగ్నం..** చేసి రేవంత్ రెడ్డిని సీఎల్పీ నాయకునిగా ఎన్నుకోవలసిందిగా పార్టీ హైకమాండ్ ఆదేశించింది.అలా హైకమాండ్ సీఎం పదవి విషయంలో పట్టు విడుపులు లేని వైఖరిని ప్రదర్శించకపోతే పరిస్థితి మరోలా ఉండేది."కాంగ్రెస్ పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీయే.ఇక ఇందులో కొత్త,పాత అనేది ఏముంటుంది.రేవంత్ రెడ్డి సమర్థతను పార్టీ గుర్తించింది.వేరే,ఇతర అంశాలు ఏమైనా ఉంటే మాట్లాడండి.ముఖ్యమంత్రి పదవికి ఎవరు అర్హులో హైకమాండ్ నిర్ణయిస్తుంది" అని 2023 డిసెంబర్ లో ఫలితాల తరవాత సీఎం పదవి కోసం ఢిల్లీలో 'లాబీయింగ్'ప్రయత్నాలు చేసిన నాయకులకు రాహుల్ గాంధీ చురకలు అంటించినట్టు ఢిల్లీ మీడియా వర్గాలు చెబుతున్నవి.'కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడితో తలపడేందుకు అచ్చం కేసీఆర్ లాగానే ఆలోచించి,కేసీఆర్ లాగానే వ్యూహరచన చేసినందుకే రేవంత్ సక్సెస్ అయ్యారు' అన్నది బిఆర్ఎస్ అంతర్గత టాక్. కాంగ్రెస్ సీనియర్ నాయకులలో పదవీ వ్యామోహం మినహాయిస్తే,నిజంగానే సీఎం పదవి వరించి ఉంటే ఎట్లా నిలదొక్కుకునేవారో,ఎలా అతి త్వరగా విఫలమయ్యేవారో జనానికి తెలియనిది కాదు.కేసీఆర్,రేవంత్ ల మధ్య ముఖాముఖి యుద్ధంగానే అసెంబ్లీ ఎన్నికలు జరిగినట్లుగా ప్రత్యర్థులు ఒప్పుకుంటున్నారు కానీ సొంత పార్టీ సీనియర్లు ఒప్పుకోవడానికి సిద్ధంగా లేరు."యాక్సి డెంటల్ సీఎం" అని కేటీఆర్ బహిరంగంగా అంటుంటారు.కాంగ్రెస్ సీనియర్లుగా చెప్పుకునే వాళ్ళు మాత్రం అదే విషయాన్ని మనసులో అనుకుంటారు.

# శ్రీశైలం మల్లన్న బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం





**అమరావతి,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు.

# 5 సంస్థలు...2 వేల కోట్ల పెట్టుబడులు

- రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత
- త్వరలోనే ఆయా సంస్థలతో ఒప్పందాలు
- ఆ పరిశ్రమల స్థాపనతో 15 వేల మందికి ఉద్యోగావకాశాలు
- మరిన్ని సంస్థలతో ఫలప్రదంగా ముగిసిన చర్చలు
- చంద్రబాబు బ్రాండ్ తో ఏపీకి పెట్టుబడుదారుల క్యూ
- త్వరలో ఆంధ్రలోనూ పెట్టుబడిదారుల సదస్సు : మంత్రి సవిత





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో పరిశ్రమల స్థాపనకు అయిదు సంస్థలు ముందుకొచ్చాయని, చేనేత రంగంలో రూ.2 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. త్వరలో ఆ సంస్థలతో ఎంవోయూలు చేసుకోబోతున్నామని, ఆయా కంపెనీల ఏర్పాటుతో 15 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయని తెలిపారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇంటర్నేషనల్ భారత్ టెక్స్-2025 ఎగ్జిబిషన్ లో మంత్రి సవిత రెండో రోజు సోమవారం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ లో పాల్గొన్న పలువురు దేశ, విదేశ పెట్టుబడుదారులతో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో పరిశ్రమల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు గురించి, చేనేత రంగంలో అవకాశాలు గురించి వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ అనువైన ప్రాంతమని వెల్లడించారు. చేనేత పరిశ్రమలను సమర్థవంతంగా నిర్వహణకు ప్రభుత్వ తోడ్పాటు అందించడంతో పాటు నాణ్యమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చామన్నారు. పలు సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపారు. ఆయా కంపెనీల ప్రతినిధులతో జరిగిన చర్చలు ఫలప్రదం కావడంతో, అడ్వాన్స్ టెక్స్ టైల్స్ అసోసియేషన్, ఐటీఎంఎఫ్, మాస్కో ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ సహా మరో రెండు సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుడులు పెట్టడానికి సుముఖం వ్యక్తం చేశారు. రూ.2 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టడానికి ఈ సంస్థలు ప్రతినిధులు ముందుకొచ్చారు. త్వరలోనే ఈ పెట్టుబడులుపై ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూలు చేసుకోడానికి రాష్ట్రానికి రానున్నట్లు ఆ సంస్థల ప్రతినిధులు మంత్రి సవితకు తెలిపారు. వీరే కాకుండా దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో మంత్రి సవిత నేతృత్వంలో ఏపీ బృందం చర్చలు జరిపింది. ఏపీలో రూ.400 కోట్ల మేర అప్ సైక్లింగ్ కు అవకాశాలున్నాయన్నారు. ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని పెట్టుబడుదారులకు మంత్రి సవిత సూచించారు. త్వరలో మరిన్ని ఎంవోయూ కుదుర్చుకోనున్నామని మంత్రి వెల్లడించారు. కర్నాటకకు చెందిన ప్రతినిధులు ఎమ్మిగనూరు టెక్స్ టైల్స్ పార్క్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపినట్లు మంత్రి సవిత వెల్లడించారు. రష్యాలో టెక్స్ టైల్స్ వేర్ హౌస్ ఏర్పాటుకు ఏపీకి చెందిన గుంటూరు టెక్స్ టైల్స్ పార్క్ అంగీకారం తెలిపిందని మంత్రి సవిత వెల్లడించారు.

**చంద్రబాబు బ్రాండ్ తో పెట్టుబడుల వెల్లువ..** అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. న్యూఢిల్లీలో ఈ నెల 14వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ విజయవంతమైందన్నారు. 126 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్న ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నారన్నారు. భారత్ టెక్స్ వల్ల చేనేత రంగంలో పెట్టుబడులకు, చేనేత వస్త్రాల మార్కెటింగ్ కొత్త అవకాశాలు లభించాయన్నారు. ఖాదీ ఈజ్ ఏ నేషన్...ఖాదీ ఈజ్ బీ కమింగ్ ఫ్యాషన్ అంటూ ప్రధాని నరేంద్రమోడి చేసిన వ్యాఖ్యలు ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు. దేశంలో వ్యవసాయం తరవాత అత్యధికంగా ఆధారపడిన రంగం చేనేత రంగమేనన్నారు. ఏపీలో చేనేత రంగంపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ముఖ్యంగా మహిళలు అత్యధిక శాతం చేనేత ఉత్పత్తుల్లో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే సీఎం చంద్రబాబునాయుడు చేనేత పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. 2014-19 మధ్య చేనేత పరిశ్రమకు, నేతన్నలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. దీంతో అయిదేళ్ళ చేనేతకు స్వర్ణయుగంగా మారిందన్నారు. తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం చేనేతపై చిన్నచూపు చూడడంతో, నేతన్నలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి సీఎం చంద్రబాబు అధికారంలోకి రావడంతో, చేనేత పరిశ్రమకు మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. చంద్రబాబే ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ అని, ఆయన పాలనాదక్షతపై నమ్మకంతో ఎందరో పెట్టుబడుదారులు ఏపీలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టారన్నారు. చేనేతతో సహా మరెన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఏపీకి పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారన్నారు.

**త్వరలో ఏపీలో పెట్టుబడుదారులతో సమావేశం..** భారత్ టెక్స్ అందించిన స్ఫూర్తితో త్వరలో ఆంధ్రప్రదేశ్ లోనూ చేనేత పరిశ్రమలో పెట్టుబడులు పెట్టేలా సదస్సు నిర్వహించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ముఖ్యంగా పెట్టుబడులు పెట్టేవారికి అనువైన వాతారణం కల్పించారన్నారు. సుస్థిరమైన పాలనతో పాటు రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే ఏపీలో పలు దిగ్గజ కంపెనీలు పెట్టాయన్నారు. చేనేత రంగంలోనూ పెట్టుబడులు పెట్టేలా సదస్సు నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

**35 హ్యాండ్ క్రాఫ్ట్ కు కేంద్రం గుర్తింపు..** వన్ డిస్ట్రిక్-వన్ ప్రొడక్ట్ కింద రాష్ట్రంలో 35 హ్యాండ్స్ క్రాఫ్ట్ కు కేంద్ర ప్రభుత్వ గుర్తింపు లభించిందని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల జీవన విధానాలకనుగుణంగా హస్తకళలు అభివృద్ధి చెందాయన్నారు. ఏటికొప్పాక, ఆదివాసీ సవర చిత్రాలు వంటి హస్త కళలు ఎంతో ప్రాచుర్యం పొందాయన్నారు. ఇలా 35 హస్త కళలకు వన్ డిస్ట్రిక్-వన్ ప్రొడక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ హస్త కళలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఉత్పత్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాయన్నారు. దీనిద్వారా హస్త కళాకారులు గౌరవ ప్రదమైన జీవనం సాగించేలా ఆర్థిక భరోసా లభించే అవకాశముందన్నారు.

# మంత్రి సత్యాజీ.. ఇదేం అన్యాయం.?



**అమరావతి,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో పాలన గాడి తప్పిందా? చంద్రబాబు రాష్ట్ర మంత్రుల పైన పట్టు కోల్పోయారా ? మంత్రులు, వారి అనుచరులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారా..? అంటే అవుననే సమాధానమే వస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న సంఘటన తీరు చూస్తుంటే పాలన గాడి తప్పిందనేది స్పష్టమవుతుంది.ఆమధ్య ఓ మంత్రి మద్యం షాపుల వ్యవహారంలో చిక్కుకుని ముఖ్యమంత్రి చంద్రబాబుతో చీవాట్లు తిన్నట్టు వార్తలు బయటకు వచ్చాయి. ఇటీవల ఓ మంత్రి ఇసుక రీచ్ లలో జోక్యం చేసుకుని నగుబాట్ల పాలయ్యారు. ఇప్పుడు ఏకంగా ఇంకో మంత్రి అనుచరుడు ప్రముఖ కార్ల పరిశ్రమ కియా కంపెనీ భూములకే ఎసరు పెట్టి రౌడీయిజానికి తెగబడ్డారు. అయితే ఈ మంత్రి టీడీపీకి చెందిన వారు కాకపోవడంతో ఏమి చేయాలో అర్థం కాక చంద్రబాబు సతమతం అవుతున్నారట. కియా కంపెనీని తెచ్చిందే తానని చెప్పుకునే చంద్రబాబుకు ఈ మంత్రి అనుచరుడు చేసిన చేష్టలకు కక్కలేక మింగలేక ఇబ్బంది పడుతున్నారట.జరిగిందేమిటంటే..శ్రీసత్యసాయి జిల్లా, పెనుకొండ మండలంలో కియా పరిశ్రమ ఉంది. దీనికి సమీపంలో భూమి ఇప్పుడు కోట్లు పలుకుతోంది. ఇందులో కొంత విలువైన భూమిని ఆక్రమించేందుకు మంత్రి సత్యకుమార్ ముఖ్య అనుచరుడు ఆదినారాయణ రౌడీయిజానికి తెగబడ్డారు. ప్రహరీని ధ్వంసం చేసి ఆదినారాయణ అనుచరులు వీరంగం సృష్టించారు. అడ్డువచ్చిన భూ యజమానిపై దాడికి పాల్పడ్డారు. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మునిమడుగు గ్రామ పరిధిలోని సర్వే నంబరు 433లో 1.72 ఎకరాల భూమిని చండీగఢ్‌కు చెందిన హరిజిత్‌సింగ్ నుంచి 2018లో గుంతకల్లుకు చెందిన ప్రభాకర్ కొనుగోలు చేశారు.ఈ భూమికి ఆనుకొని ముదిగుబ్బ మండలాధ్యక్షుడు ఆదినారాయణ డైరెక్టర్‌గా ఉన్న గ్లోబల్ హార్టీకల్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన భూములున్నాయి. వైసీపీ నుంచి ఎంపీపీగా ఎంపికైన ఆయన ఎన్నికల సమయంలో బీజేపీలో చేరి మంత్రి సత్యకుమార్‌కు ముఖ్య అనుచరుడిగా చలామణి అవుతున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 16 ఆదివారం సాయంత్రం ఆదినారాయణ కారులో కొందరు ప్రభాకర్‌కు చెందిన భూమి వద్దకు చేరుకుని బీభత్సం సృష్టించారు. ప్రభాకర్‌ను బంధించి ఆదినారాయణతో మాట్లాడించారు. "ఏరా, భూమిలో పని చేయొద్దని చెప్పినా వినవా.. చెప్పినట్లు వినకపోతే చంపేస్తా" అంటూ ఫోన్‌లో బెదిరించారు. అనుచరులను ఉద్దేశించి "రేయ్ మనకు కావాల్సిన వ్యక్తి వీడే.. చంపేయండి" అంటూ ఆదేశించారు. దీంతో రెచ్చిపోయిన అను చరులు ప్రభాకర్‌పై రాడ్లు, కర్రలతో దాడి చేశారు. సమీప పొలాల్లోని రైతులు గమనించి కేకలు వేయడంతో ప్రభాకర్‌ను విడిచి పారిపో యారు. ఈ ఘటనపై బాధితుడు కియా పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు పొక్లెయిన్, కారును సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. రాజకీయ పలుకుబడి ఉండడంతో ఈ కేసు ఏమవుతుందో అందరికీ తెలిసిందే.

**వామపక్షాల ఖండన..** ఈ పరిణామాల పట్ల వామపక్ష పార్టీలు తీవ్రంగా స్పందించాయి. విలువలు, రాజకీయనైతికత గురించి పెద్ద ఉపన్యాసాలు ఇచ్చే సత్య కుమార్ ఇప్పుడేమంటారని సీపీఐ నాయకుడు రామకృష్ణ ప్రశ్నించారు. ఇతరుల భూముల్ని ఆక్రమించుకునేందుకు వీళ్లకు ఎవరు అధికారం ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. దీనిపై తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆలపాటిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపిద్దాం - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** కూటమి నేతలు, మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి మరియు నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం తో కలిసి అధికారులను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలంటూ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభ్యర్థించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైనది అధికారం చేపట్టిన 8 నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి జరగాలన్న సంక్షేమ ఫలాలు సామాన్య ప్రజానీకానికి అందాలన్నా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం. ఈనెల 27వ తారీఖున జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటును 1వ ప్రాధాన్యత ఓటుగా వేయవలసినదిగా సౌమ్య పట్టభద్రుల ఓటర్లను కోరారు.

# జర్నలిస్టులపై దాడి చేసిన నాయకులపై చర్యలు తీసుకోండి

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశకు వినతిపత్రం అందజేసిన జర్నలిస్ట్ నాయకులు



**విజయవాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరి ఎం.రామారావుపై ఆ మండల టీడీపీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు చేసిన దాడిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేయాలన్న ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం విజయవాడలో ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు, జర్నలిస్టు నాయకులు కలెక్టర్ జి.లక్ష్మీశని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా జర్నలిస్టులపై దాడులు తగ్గడం లేదన్నారు. మంచీ చెడుల విశ్లేషణలతో నిబద్ధతతో వార్తలు రాసే జర్నలిస్టులపై కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న దాడుల్ని నివారించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టర్కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యేమినేని వెంకటరమణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, ఏపీఎంపీఏ నగర ఉపాధ్యక్షులు ప్రశాంత్, ఫెడరేషన్ జిల్లా నాయకులు వి.హరినారాయణరాజు, చొప్పా రాఘవేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్ల పై స్పెషల్ డ్రైవ్.. 98 ఆటోలు సీజ్..

● ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్పీ బిందు మాధవ్..



**కాకినాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సూచించారు.ఎస్పీ ఆదేశాలు మేరకు నగర ట్రాఫిక్ ఆధ్వర్యంలో 1&2 పోలీసులు ఓవర్ లోడ్ ప్యాసింజర్, ఓవర్ లోడ్ స్కూల్ చిల్డ్రన్స్ ఆటోలపై సరైన డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ లేని ఆటోలు ఓవర్ స్పీడ్ & నెగ్లిజెన్సీ డ్రైవింగ్ ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సుమారు 98 ఆటోలు సీజ్ చేసి కేసు నమోదు చేసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ రహదారులపై ఆటోలను నిర్లక్ష్యంగా నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ,ఆటోలలో పరిధికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని డ్రైవర్లకు సూచించారు. ప్రతి డ్రైవర్ తమ ఆటోపై సీరియల్ నెంబర్, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆటో ఎక్కే మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు.మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.హైవేల పట్ల ప్రభుత్వ నిబంధనలు పాటించాలని గుర్తు చేశారు. ఆటో డ్రైవ్ చేసేటప్పుడు డ్రైవర్ తమ కుటుంబాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. మైనర్ పిల్లలను ఆటోలలో ఎక్కించుకుని పనికి తీసుకువెళితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటోలో పరిమితికి నుంచి స్కూల్ పిల్లలను ప్యాసింజర్ ని ఎక్కించరాదని అంతేకాక ఆటోలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ పనులు చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో 1 వ పట్టణ సి ఐ ఎం రమేష్, 2వ పట్టణ ట్రాఫిక్ సిఐ డి రామారావు, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# కొల్లేరు - వలస పక్షుల స్వర్గధామం

● డా. వజ్రనాభ నటరాజ్ మహర్షి యొక్క ఫోటో ప్రదర్శన ● చిత్రకారుడు విజయకుమార్ సోమంచిపై తీసిన వజ్రాణాభ్ నటరాజ్ మహర్షి రూపొందించిన డాక్యుమెంటరీ ఫిల్మ్ 'మిస్టిక్ మౌంటెన్ స్కేప్స్' టీజర్ ఆవిష్కరణ ● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక కమిషన్ సహకారంతో ●గుంటూరు లోని కళాపీఠం, ● హిందూ ఇంజనీరింగ్ కాలేజీ మరియు టెక్నాలజీ కలశాల (సుధర్మ) ఆడిటోరియంలో నిర్వహింస్తున్నారు.

**మచిలీపట్నం,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన డాక్యుమెంటరీ ఫిల్మ్ మేకర్, ఫోటోగ్రాఫర్ మహర్షి ఇప్పటి వరకూ మనుషుల జీవన విధానం పై పలు ఎక్సిబిషన్లు నిర్వహించగా,ఇప్పుడు మొదటిసారిగా వలస పక్షుల జీవన విధానాన్ని మనముందుకు తీసుకురావడం అభినందనీయం.కొల్లేరు వలసపక్షులను ,వాటి ఎమోషన్స్ని చిత్రాకరించడం చల్లెంజింగా అనిపించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాపీఠం కార్యదర్శి విజయకుమార్ ప్రారంభించి, అతిథులకు స్వాగతం పలికారు. డా. మహర్షి కోల్లేరు సరస్సులోని వివిధ జలపక్షులను చిత్రీకరిస్తూ ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ఈ ప్రకృతి అద్భుతాన్ని పర్యాటకులకు పరిచయం చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. కళాపీఠం వివిధ కళాకారులకు అందించిన సహాయాన్ని, నిర్వహించిన ప్రదర్శనల ద్వారా వారి కళను గుర్తింపు కల్పించిన విధానాన్ని వివరించారు. అలాగే, ఒక శాశ్వత కళా గ్యాలరీ అవసరాన్ని మరియు కళా అకాడమీ స్థాపన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కళాపీఠం అధ్యక్షుడు ఎస్.వి.ఎస్. లక్ష్మీనారాయణ యువత కళా ప్రదర్శనల ద్వారా స్ఫూర్తి పొందాలని సూచించారు. కోల్లేరు సరస్సుకు వలస పక్షులు శతాధిక మైళ్ళ దూరం ప్రయాణించి, ఇక్కడ తమ కుటుంబాలను పెంచుకునే విధానాన్ని వివరించారు. డా. మహర్షి తీయించిన చిత్రాల్లో పక్షుల భావోద్వేగాలను పట్టుకోవడంలో అతని నైపుణ్యం అపూర్వమని ప్రశంసించారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు ఎం.వి. రఘు (స్వాతి ముత్యం, సిరివెన్నెల వంటి చిత్రాలకు ఛాయాగ్రాహకుడిగా పనిచేసినవారు) ఛాయాగ్రహణ కళలోని విలువలను, కెమెరా మాంత్రికుడు డా. మహర్షి యొక్క ప్రత్యేక దృశ్యకోణాన్ని ప్రశంసించారు. అట్లూరి నారాయణరావు (ఎన్టీఆర్ సాహిత్య కమిషన్ కన్వీనర్) కమర్షియల్ ఒత్తిళ్లను అధిగమించి, కళాకారులు తమ అభిరుచిని అనుసరించాలి అని వ్యాఖ్యానించారు. ఆర్. మల్లిఖర్జునరావు (ఏపీ రాష్ట్ర సృజనాత్మకత & సాంస్కృతిక కమిషన్ సీఈఓ) కోల్లేరు సరస్సు పరిరక్షణపై ప్రసంగించారు. 'జాతి రత్నాలు' ఫేమ్ సిద్ధం మనోహర్, యువత పర్యావరణ పరిరక్షణలో ముందుకు రావాలని సూచించారు. మన దేశానికి ఉన్న ప్రకృతి వైభవాన్ని గర్వంగా భావించి కాపాడాల్సిన బాధ్యత మనదని తెలిపారు. వీణ విద్వాన్ కె.వి. అనంత సాయనం: బాలనిపుణుడిగా కెరీర్ ప్రారంభించి, 30 ఏళ్లుగా సంగీత ప్రపంచంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కళాకారుడు మొహమ్మద్ ఉస్మాన్ ఖాన్ ఆర్టీసీ ఉద్యోగిగా పనిచేసే సమయంలో కళాపై ఆసక్తితో స్వంత శైలిని అభివృద్ధి చేసుకున్నారు. గుఱ్ఱాల చిత్రణలో తన ప్రతిభను ప్రదర్శించారు. డా. మహర్షి ఓటు ఆఫ్ థ్యాంక్స్ సమర్పిస్తూ, కళాపీఠం, రాష్ట్ర సాంస్కృతిక కమిషన్, కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోటోగ్రఫీ ఎథిక్స్, పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. మనిషి స్వార్థం ప్రకృతిని ఎలా దెబ్బతీస్తుందో తెలియజేశారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ,మానవాళి భవిష్యత్తు కోసం సహనంతో ప్రేమతో జీవించాలని సూచించారు.






# కనులపండువగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట

● ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు



**మైలవరం,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు సోమవారం కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు దేవత మూర్తులను దర్శించుకున్నారు. వేదపండితుల శాస్త్రోక్త మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి ఆశీస్సులతో అందరు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భక్త కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని ఘనంగా స్వాగతించారు.ఎమ్మెల్యే వెంట భక్తులు, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి కి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి -తెదేపా

● జి.కొండూరు మండల కేంద్రంలో ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం





**జి.కొండూరు,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** ఎన్డీఏ కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా)ని గెలిపించాలని స్థానిక టీడీపీ నాయకులు సోమవారం మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామం, వెలగలేరు గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికలప్రచారం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికి మరియు పలు పాఠశాలలకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని ఈ నెల 27 న జరగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అంకెం సురేష్, జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరావు(బుల్లి),వెలగలేరు గ్రామ పార్టీ అధ్యక్షులు మంచినేని రాజశేఖర్, విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళా కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని,బీసీ సెల్ అధ్యక్షులు పటపంచల నరసింహారావు, ఉయ్యూరు చెంద్రశేఖర్, బెజవాడ గణపతిరావు , ఆలపాటి రాజేంద్రప్రసాద్ టీమ్ ఎం.రవిబాబు , అజేయ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులుగా ఊటుకూరి సుధీర్ కుమార్

● రాష్ట్ర ఉప కోశాధికారిగా పీవీకే సుబ్రహ్మణ్యం





**పెడన,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** విజయవాడలోని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా బందారు లంకకు చెందిన ఊటుకూరి సుబ్రహ్మణ్యే శ్వర స్వామి రాష్ట్ర సంఘం అధ్యక్షులుగా ప్రొద్దుటూరు కి చెందిన మాడిశెట్టి శివ శంకరయ్య ప్రధాన కార్యదర్శిగా ఏలూరు కి చెందిన కొండపల్లి పరమేశ్వరరావు కోశాధికారిగా ప్రమాణం చేశారు. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లాకి చెందిన పులి రామచంద్రరావు రాష్ట్ర దేవా సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా ప్రమాణం చేశారు.పెడనకు చెందిన వూటుకూరి సుధీర్ కుమార్ ని దేవాంగ రాష్ట్ర సంక్షేమ సంఘం యువజన విభాగం ఉపాధ్యక్షులుగా నియమించారు. రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉప కోశాధికారిగా పెడనకు చెందిన పుచ్చల వీరకోట సుబ్రహ్మణ్యం నిమించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అనుబంధ సంస్థ చేనేత విభాగం రాష్ట్ర కోశాధికారిగా కప్పలదొడ్డి గ్రామానికి చెందిన మేడక విశ్వేశ్వరరావు నియమించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా మచిలీపట్నం చెందిన యర్ర శ్రీనివాస్ ని నియమించారు. ఈ కార్యక్రమంలో కటకం సుబ్బారావు ఇనుమర్తి శ్రీనివాస్ బట్ట నాగ రాజేష్ రాజేష్ కారుపర్తి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు "వికాస్" వేదికగా వరాలజల్లు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** ప్రముఖ బహుళ జాతి ఔషధ సంస్థలు డాక్టర్ రెడ్డీస్ లాబరేటరీస్ ఈ నెల 22 మరియు హెటిరో ల్యాబ్ 24 తేదీలలో వికాస్ పీజీ మరియు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు చేపట్టనున్నట్లు కళాశాల చైర్మన్ నరెడ్ల నర్సి రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు .ఈ ప్రాంగణ ఎంపికలకు 2023 -24 2024-25 సంవత్సరాలలో ఎంఎస్ సి ఆర్గానిక్ , అనలైటికల్ కెమిస్ట్రీ , డిగ్రీ , డిప్లమా కోర్సులలో మెకానికల్.ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్,కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారితోపాటు ప్రస్తుతం చదువుతున్న అభ్యర్థులు అర్హులని ఆయన తెలిపారు .ఇతర వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ చల్లా సుధీర్ రెడ్డిని వ్యక్తిగతంగా కానీ ఈ క్రింది ఫోన్ నెంబర్ పై 9849553107సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# అనుమతి లేకుండా గవర్నమెంట్ కార్యాలయంలో ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదు - ఎంపిడివో పి.అనురాధ

**మైలవరం,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** జిల్లా ఎన్నికల అధికారి వారి ముందస్తు అనుమతి లేకుండా గవర్నమెంట్ కార్యాలయంలో ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని స్థానిక ఎంపిడివో పి.అనురాధ అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు సోమవారం ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.అట్లు ఏదైనా సందర్భము ఎన్నికల అధికారి వారికి, జిల్లా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కమిటీ వారి దృష్టికి వచ్చినట్లయితే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# కోతుల దాడిలో చిన్నారికి గాయాలు



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామం లో ఓ చిన్నారి పై కోతులు దాడి చేసిన ఘటన సోమవారం ఉదయం జరిగింది.సత్రం సెంటర్ కూడలి వద్ద ఒక్కసారిగా చిన్నారి పై దండు దాడి చేసింది. దింతో చిన్నారికి గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు చిన్నారిని పెనుగంచిప్రోలు ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలించి చికిత్స అందిస్తున్నారు.గ్రామం లో పెద్ద ఎత్తున కోతులు సంచరిస్తూన్నయని,కోతుల సమస్యను ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విశ్లేషణాత్మక రచన 'పాత్రికేయరంగంలో నా అనుభవాలు'

**రచన : దాసరి ఆళ్వార్ స్వామి సమీక్ష: మహబూబ్ ఆజాం**




ఒక విలేఖరి తనకు అందుబాటులోకి వచ్చిన ప్రతి విషయాన్ని వార్తగా రాయగలడు. ఒక సబ్ ఎడిటర్ తన ముందుకు వచ్చిన ప్రతి అంశాన్ని వార్తగా ప్రచురించగలడు. కానీ, ఆ విషయాలపై పుస్తకాలు ప్రచురించడం చాలా కష్టం. అలాంటి కష్టసాధ్యమైన పనిని అవలీలగా నిర్వహించారు అనుభవ పాత్రికేయులు దాసరి ఆళ్వారస్వామి. గ్రామీణ విలేకరిగా పాత్రికేయ రంగంలో ప్రవేశించిన ఆళ్వారస్వామి పలు అంశాలపై పుస్తకాలు వెలువరించడం ప్రశంసించదగిన విషయం. 'కాదేది కవిత కనర్హం' అని ఒక నానుడి ఉంది. ఆళ్వారస్వామి కలానికి దూరంగా జరిగిన ప్రధాన సమస్యలు లేవు. ఆయన వ్యవసాయ రచయితగా గుర్తింపు పొందారు. వ్యవసాయ రంగం గురించి 13 పుస్తకాలు వెలువరించారు. మనదేశంలో అతి ప్రధానమైన వాణిజ్య పంట చెరకు. ఆ పంట సమాచారం అందించడం కోసం నాలుగు పుస్తకాలు వెలువరించినట్లు వారు ఇటీవల వెలువరించిన 'పాత్రికేయరంగంలో నా అనుభవాలు' అనే పుస్తకంలో వెలువరించారు. వారు పాత్రికేయులుగా కలం పట్టకముందే ఆకాశవాణికి వివిధ అంశాలపై 12 నాటికలు, నాటకాలు అందించారు. వివిధ అంశాలపై ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ప్రసంగాలు చేశారు. చారిత్రిక అంశాలపై పుస్తకాలు వెలువరించడంతో ఆయన కలం ప్రచురణా రంగాన్ని ప్రారంభించింది. వివిధ రంగాలలో మంచి గుర్తింపు పొందిన మహనీయులు ఉన్నారు. వారి జీవితఘట్టాలను 12 నెలలకు 12 పుస్తకాలు 'తెలుగు తేజోమూర్తులు' పేరున ప్రచురించారు. ఒక నెలకు పుస్తకం 45 మంది చరిత్రలను, ఆవిధంగా 12 పుస్తకాల్లో ప్రచురించి పాఠకులకు అందించారు. ప్రస్తుతం రాష్ట్ర రాజధానిగా అమరావతి ముందుకు నడుస్తుంది. దానికి అవరోధాలు ఏర్పడక ముందే 'అమరావతి నాడు-నేడు-రేపు' పేరుతో అమరావతి పుట్టుక గురించి రేపటి అమరావతి అభివృద్ధి నిర్మాణం గురించి అద్భుత సమాచారం అందించారు. 1977లో దివిసీమ ఉప్పెన గురించి ఇప్పటి తరానికి అందించడం కోసం '1977 నాటి దివిసీమ ప్రళయం' పేరుతో ఆనాడు ప్రజలు పడిన కష్టాలు, కడగండ్లు, నష్టాలు, పొందుపరిచారు ఆ పుస్తకంలో. ఇక రాజకీయాల్లోకి వస్తే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సంక్షిప్త సమాచారం, తెలుగు పార్లమెంటు సభ్యుల సంక్షిప్త సమాచారం, తెలుగు రాష్ట్రాల శాసనసభ్యుల వివరాలు సంక్షిప్తంగా వివరిస్తూ పుస్తకాలు వెలువరించారు. 2013 నుంచి ఆంధ్రప్రదేశ్ మంత్రులుగా నియమితులైన మంత్రుల జీవిత వివరాలతో పాటు, వారు గెలుపొందిన నియోజకవర్గాల వివరాలు పొందుపరుస్తూ పుస్తకాలు వెలువరిస్తున్నారు. పాత్రికేయ రంగంలో ఎదురయ్యే ఇబ్బందులు కష్టాలు, నష్టాలు వివరిస్తూ ఇప్పుడు పాత్రికేయ రంగంలో నా అనుభవాలు అనే పుస్తకం వెలువరించారు ఆళ్వార స్వామి.

**ప్రతులకు:**
**దాసరి ఆళ్వారస్వామి**
**అనుభవ పాత్రికేయులు**
**కుందేరు -521245**
**కృష్ణాజిల్లా**
**ఆంధ్రప్రదేశ్**
**చరవాణి: 99818 18199**

**సమీక్ష**
**మహబూబ్ ఆజం**
**పాత్రికేయులు**
**విజయవాడ**
**చరవాణి: 99594 98786**
**పుస్తకం పేజీలు: 360**
**పుస్తకం వెల: రూ.450/-**

# అతడే ఒక సైన్యం..



**విస్సన్నపేట,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గంలో ఏ కొండూరు గంపలగూడెం తిరువూరు విస్సన్నపేట మండలాలలో అన్ని విద్యాసంస్థలలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుస్తూ తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా భారీ మెజార్టీ కొరకు వన్ మ్యాన్ ఆర్మీగా ప్రచారం చేయడం జరుగుతుంది. సోమవారం మధ్యాహ్నం నరసాపురం, కొండ పర్వ గురుకుల పాఠశాలలో ఆలపాటి రాజాకు ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు తిరువూరు శాసనసభ్యులు భానుడి ప్రతాపంతో నిప్పులు కక్కుతున్న వేడిని సైతం లెక్కచేయకుండా ప్రచారం చేయటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. ముందస్తు ఆలోచనలతో ఎమ్మెల్యే నాయకత్వంలో గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటు హక్కు కల్పించేందుకు ప్రత్యక్షంగా అడుగులు వేయడం జరిగింది. ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రచారం విషయంలో పకడ్బందీగా పథక రచన చేయటమే కాకుండా శాసనసభ్యులు ఎన్నికైన నాటి నుండి ప్రజలతో మమేకమై అందిస్తున్న సేవలను వాటితో పాటు నూతనంగా ఏర్పడిన పరిచయాలను దృష్టిలో ఉంచుకొని అత్యధిక ఓటు బ్యాంకును కొల్లగొట్టేందుకు తనదైన శైలిలో ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు విజయం లక్ష్యంగా పద్మవ్యూహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా ముగిసిన ఆంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్ట....

**మచిలీపట్నం,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** మచిలీపట్నం ఈడేపల్లి లో వేంచేసి యున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నందు వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి నల్లరాతి విగ్రహాన్ని పునః ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ రాళ్లపల్లి ఆంజనేయ శాస్త్రి బ్రహ్మత్వంలో ఉదయం గోపూజ, గణపతిపూజ, పుణ్యాహావచన, గుర్త్రాదిన్యాసము అనంతరము శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి నల్లరాతి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తుల హాజరై స్వామివారి పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.





# గీతా గోవిందం సేవా సమితి (ట్రస్ట్) పేద విద్యార్థికి అభయహస్తం

● ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు

**తిరుపతి,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** తిరుపతి పట్టణంలో బీసీ కులానికి చెందిన ఆవుల మునస్వామి యాదవ్ భార్య వెంకటలక్ష్మిల కుమార్తె అయిన ఆవుల మునీశ్వరి యాదవ్ అనే అమ్మాయి ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించి, జేఈఈ మెయిన్స్ లో అత్యున్నత ర్యాంకు సాధించింది. ఆ ర్యాంకుకు గాను అస్సాం రాష్ట్రంలోని ఎన్.ఐ.టిలో ట్రిపుల్.ఈ (బీటెక్) సీటు సాధించింది. అయితే ఆ కుటుంబం చాలా ఆర్థికంగా వెనకబడటంతో కాలేజీ ఫీస్ కట్టలేని పరిస్థితి నెలకొన్నదని, ఆ సమయంలో వారికి స్థానికంగా తిరుపతి పట్టణంలోని ఎస్వీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ వరదరాజులు గత కొంతకాలంగా గీతా గోవిందం సేవా సమితి (ట్రస్ట్)లో సభ్యులుగా పనిచేస్తున్నారని తెలుసుకొని, ఆ విద్యార్థిని ప్రొఫెసర్ వరదరాజులును కలిసి, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఆయనకి క్షుణ్ణంగా తెలపడం జరిగింది. అనంతరం ప్రొఫెసర్ వరదరాజులు గీతా గోవిందం ప్రెసిడెంట్ దామోదరం, అదేవిధంగా ట్రస్టు సభ్యులకు తెలియజేశారు. అనంతరం ఆ ట్రస్ట్ సభ్యులు ఆ విద్యార్థిని చదువుకు అయ్యే ఖర్చును సభ్యులు అందిస్తామని ఆ విద్యార్థినికి, వారి తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గీతా గోవిందం ట్రస్ట్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ఆ అమ్మాయి చదువుకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఆ విద్యార్థిని ఇప్పుడు ఫోర్త్ ఇయర్ మరో రెండు నెలల్లో పూర్తి కావస్తుంది. అలాగే చదువుతూ ఎన్.సి.సి లో "సి" సర్టిఫికెట్ పొందింది, క్యాంపస్ సెలక్షన్ లో ఉద్యోగం కూడా పొందడం జరిగిందని గీతాగోవిందం ట్రస్ట్ సభ్యులకు తెలిపింది. తన చదువుకు సహకరించిన గీతాగోవిందం ట్రస్టుకు రుణపడి ఉంటానని, అలాగే రాబోయే రోజుల్లో తన వంతు సహాయ సహకారాలు ఆ ట్రస్టుకు అందిస్తానని తెలిపింది. తాను సాధించిన ఉద్యోగానికి ఆనందం వ్యక్తం చేస్తూ, గీతా గోవింద ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపింది. అనంతరం ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారికి పేద విద్యార్థిని, విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి గీతాగోవిందం ట్రస్టు సభ్యులు ఎప్పుడూ ముందుంటామని తెలిపారు. అదేవిధంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రతి విద్యార్థి చదువులో రాణించాలనే సంకల్పంతో తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా గోవిందం ట్రస్ట్ సభ్యులు బాలగురప్ప, వరదరాజులు, కాకులూరు గుణశేఖర్, మధు, బడి ప్రసన్న, బట్ట భాస్కర్, రామచంద్ర, ఉమాపతి, వెంకటేష్, గంగాధర్, ఉమాదేవి, మునిరాం తదితరులు పాల్గొన్నారు.



# ఆలయాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా

-శాసనసభ్యులు అరిక పూడి గాంధీ



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ లో గల శ్రీ శ్రీ శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయం ,శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి,షిరిడి సాయి బాబా దేవాలయం ప్రాంగణములో అర్చకులకు,సిబ్బందికి వసతి గృహ సముదాయం,అన్న దాన ప్రసాద వితరణ కొరకు మరియు స్టోర్ రూమ్ కొరకు నూతనంగా నిర్మించిన వసతి గృహ సముదాయం ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవాలయం ప్రాంగణంలో అర్చకుల కోసం సిబ్బంది కోసం వసతి గృహం నిర్మించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,అర్చకులకు,సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని,వసతి గృహ సముదాయం తో పాటు అన్న దాన ప్రసాద వితరణ కొరకు మరియు స్టోర్ రూమ్ ను నిర్మించడం చాలా అభినదించదగ్గ విషయం ఆన్నారు.భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయడం,వసతి గృహం ను త్వరితగతిన పూర్తి చేసి ఈ రోజు అందుబాటులో కి తీసుకురావడం గొప్ప విషయం అని,ఆలయ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్న అని,ఆలయ అభివృద్ధి లో నా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయని, అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి,వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు క్రిష్ణారెడ్డి,యాదయ్య, వెంగల్ రెడ్డి,వెంకట రామి రెడ్డి,నరేంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డిప్ విజేతలకు కూపన్లు అందజేసిన ఆర్వి రమణ



**కూకట్ పల్లి,ఫిబ్రవరి17(వార్తప్రభ):**దేశంలోనే టాప్ ట్రావెల్ సంస్థల్లో ఒక్కటిగా పేరుగాంచిన ఆర్ వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత కొద్దీ రోజులుగా,హైదరాబాద్, బెంగుళూరు,విజయవాడ,విశాఖపట్నం ,తిరుపతి,ప్రొద్దుటూరు ,నిజామాబాద్,ఖమ్మం,వరంగల్,కర్నూల్,సిద్దిపేట,కరీంనగర్ లో నిర్వహించిన ట్రావెల్ ఎక్స్పో 2025 కు అనూహ్య స్పందన లభించింది.వేలాదిమంది యాత్రికులు ఈ ఎక్స్పో ద్వారా తమకు నచ్చిన టూర్ ప్యాకేజీలను బుక్ చేసుకుని భారీ డిస్కౌంట్లను పొందడమే కాకుండా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డిప్ లో పదిమంది విజేతలుగా గెలుపొంది ఉచిత టూర్లను బహుమతులుగా దక్కించుకున్నారు. సోమవారం కూకట్ పల్లి లో గల హెడ్ ఆఫీసులో సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ మీడియా మిత్రులు పలువురు ముఖ్య అతిథులు ,కష్టమర్ల సమక్షంలో నిర్వహించిన లక్కీ డిప్ లైవ్ కార్యక్రమంలో విజేతలను ప్రకటించారు.మొదటి బహుమతి యూరప్ టూర్ ను - పి.లత (కూపన్-నెంబర్ - 0680 ),రెండవ బహుమతి : దుబాయ్ టూర్ ను - కుర్రే,నారాయణ (కూపన్-నెంబర్ - 1630 ),మూడవ బహుమతి, శ్రీలంక టూర్ ను- పి.మాధవి (కూపన్-నెంబర్ - 3588)నాల్గవ బహుమతి,బ్యాంకాక్ టూర్ ను- ఆళ్ళ. శివకుమారి (కూపన్-నెంబర్ - 1141 ),ఐదవ బహుమతి, శ్రీనగర్ టూర్ ను - ఎన్.స్వరూప (కూపన్-నెంబర్ - 3326),ఆరవ బహుమతి,చార్ ధామ్ టూర్ ను - దోమ .గాయత్రి (కూపన్-నెంబర్ - 2682)ఏడవ .బహుమతి,తమిళనాడు టూర్ ను కాంతల .మాధవి (కూపన్-నెంబర్ - 3366 ) , ఎనిమిదవ బహుమతి,కర్ణాటక టూర్ ను - చీడల్ల .నరసింహ రావు (కూపన్-నెంబర్ - 2165 )తొమ్మిదవ బహుమతి,ఒడిస్సా టూర్ ను-పారిపల్లి.శ్వేత (కూపన్-నెంబర్ - 4870) దక్కించుకోగా ,పదవ బహుమతి,కాశీ -అయోధ్య టూర్ ను -సబ్బెళ్ల .సోమిరెడ్డి (కూపన్-నెంబర్ - 2266 )దక్కించుకున్నారు. ఈ సందర్భంగా విజేతలు మాట్లాడుతూ ఆర్.వి సంస్థ ద్వారా చక్కటి సౌకర్యాలను సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే కాకుండా భారీ డిస్కౌంట్లతో పాటు ఇటువంటి టూర్లను ఫ్రీగా అందిచండం చాలా హర్షించదగ్గ విషయమని ఆనందాన్ని వ్యక్తం చేసారు.అలాగే సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ మాట్లాడుతూ ఎంతో ఆధ్యాత్మికత గల భారత దేశంలో గల పుణ్య ప్రదేశాలను చూసే భాగ్యాన్ని ప్రజలకు కలిగించాలన్న సదుద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నామని , అలాగే దేశం నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరికి తమ సేవలు అందేవిధంగా తమ సంస్థలను విస్తరింపజేస్తున్నామని అన్నారు. తమ సేవలను ఆదరిస్తూ ఆనందిస్తూ తమను ప్రోత్సహిస్తున్న తమ కష్టమర్లు శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృత్జతలు తెలియజేసారు,ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ ఆర్.వి రమణ తో పాటు పలువురు ప్రముఖులు ,కష్టమర్లు కార్యలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మేటి "చల్లని" అభిమానం!!

కెసిఆర్ జన్మదిన సందర్భంగా కూలర్ బహూకరణ

అభం శుభం తెలియని చిన్నారులకు వాసు సేవానిరతి



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి )**దొమ్మేటి "చల్లని" అభిమానం చిన్నారుల పాలిట వరంగా మారినది. ఈ మేరకు సోమవారం రామగుండం నగర పాలక సంస్థ 37వ డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంకు టిఆర్ఎస్ నాయకులు దొమ్మేటి వాసు కేసీఆర్ జన్మదిన సందర్భంగా కూలర్ బహూకరించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్వహస్తాల మీదుగా కూలర్ బహుకరించిన దొమ్మేటి వాసు సేవానిరతికి చిన్నారులు చప్పట్లతో కృతజ్ఞతలు తెలపడం కొస మెరుపు.

# తెలంగాణ ప్రజల జప నామం "కెసిఆర్"!!

● రాజకీయాల్లో సంస్కరణలు తెచ్చిన మహానేత ● జననాడి ఎరిగిన మేధావి ● ప్రజలే తన శ్వాసగా జీవిస్తున్న నాయక్ ● మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్



**పెద్దపల్లి/ రామగుండం: ఫిబ్రవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ ప్రజల జప నామం "కెసిఆర్" అని కొనియాడారు రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు సోమవారం కేసీఆర్ జన్మదిన సందర్భంగా తబిత ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ..... రాజకీయాల్లో గొప్ప గొప్ప సంస్కరణలు తెచ్చిన మహానేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ అని ప్రశంసించారు. జననాడి ఎరిగిన మేధావి అని, ప్రజలే తన శ్వాసగా జీవిస్తున్న నాయక్ కల్వకుంట చంద్రశేఖర్ రావు అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా తెలంగాణ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న కెసిఆర్ మీకు సాటి ఎవరూ లేరయ్యా అని "లాంగ్ లివ్ కేసీఆర్", "హ్యాపీ బర్డే బాపు" అంటూ చప్పట్లతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# హస్తం ఎప్పుడూ ప్రజల నేస్తమే!!

● కాంగ్రెస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం ● ఎమ్మెల్సీ ఎన్నికల్లో "ఆల్ఫోర్స్ నరేందర్"ని బలపరచండి ● మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించండి ● ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)**హస్తం ఎప్పుడూ ప్రజల నేస్తమే అని తెలిపారు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు. ఈ మేరకు సోమవారం గోదావరిఖనిలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకి గ్యాస్ సిలిండర్, గృహ అవసరాల నిమిత్తం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా లబ్ధిదారులు ప్రజలందరూ కాంగ్రెస్ పాలన పట్ల విశ్వాసం కనబరుస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో "ఆల్ఫోర్స్ నరేందర్"ని బలపరచండి అని, మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజారిటీతో గెలిపించండి అని ఓటర్లను కోరారు. ఈ సమ్మేళనంలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మోహన్, మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, మాజీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల అవస్థలను తీర్చేందుకే నూతన బస్సు సౌకర్యం కల్పించాం

బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**దుండిగల్ ఫిబ్రవరి 18 (వార్తాప్రభ) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని సికింద్రాబాద్ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు (230డి) ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసించే నిరుపేదలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే డిపోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు గతంలోనే బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, తాజాగా నేడు దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద నుంచి సికింద్రాబాద్ కు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం రక్తం చిందించిన నేత కేసిఆర్!!

● చావు నోట్లో తలపెట్టి పోరాడిన మహా ఋషి ● తెలంగాణ జాతిపిత బాపు కెసిఆర్ చల్లంగా ఉండాలే ● తొలి ముఖ్యమంత్రి జన్మదినం రోజున వివిధ సేవా కార్యక్రమాలు ● బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ కోసం రక్తం చిందించిన నేత కేసిఆర్ అని కొనియాడారు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్. ఈ మేరకు సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. ముందుగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో 71 మందిచే రక్తదానం చేపట్టారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మొక్కలను పంపిణీ చేశారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు సత్కారం చేశారు. ఈశ్వర కృప ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేపట్టారు. 37వ డివిజన్ పరిధిలోని అంగన్వాడీ సెంటరుకు కూలర్ అందజేశారు. అనంతరం జయదుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ...... చావు నోట్లో తలపెట్టి పోరాడిన మహా ఋషి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా 10 సంవత్సరాల పాటు పాలన అందించిన ప్రజా హృదయనేత అని కొనియాడారు. తెలంగాణ జాతిపిత బాపు కెసిఆర్ చల్లంగా ఉండాలే అని భగవంతున్ని ప్రార్ధించినట్లు తెలిపారు. ప్రజల కళ్ళల్లో ఆనందం కోసం ఎంతటి కష్టాన్ని, నష్టాన్ని అయిన భరించే జనహృదయనేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ప్రశంసించారు. వివిధ సేవా కార్యక్రమాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర కుల సర్వే బేష్

మాజీ కేంద్ర మంత్రి అరుణ్ సుభాష్ చంద్ర యాదవ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** కేంద్ర మాజీ మంత్రి మరియు మాజీ మధ్య ప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు అరుణ్ సుభాష్ చంద్ర యాదవ్ టిపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ తో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని సోమవారం కలిశారు. సమగ్ర కుల సర్వే నిర్వహించి, ఓ.బి.సి.ల సాధికారత కోసం డేటాను ఉపయోగించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు ముఖ్యమంత్రిని అరుణ్ సుభాష్ చంద్ర అభినందించారు.అఖిల భారత ఓ.బీ.సీ.సంఘం, మధ్యప్రదేశ్ ఓ.బి. సి.,మధ్య ప్రదేశ్ అఖిల భారత యాదవ మహాసభ తరపున సిఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నట్లు అరుణ్ సుభాష్ చంద్ర యాదవ్ తెలిపారు.దేశవ్యాప్తంగా, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఓ.బి. సి. సాధికారతలో దేశం మొత్తానికి రోల్ మోడల్గా నిలిచినందుకు అనేక మంది ప్రముఖ ఓ.బి. సి.నాయకులు, ఆలోచనాపరులు మరియు సామాజిక కార్యకర్తలు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ని అభినందిస్తున్నారని అయన ఈ సందర్భంగా మీడియా కు తెలిపారు.

# హైదరాబాద్

## స్టెప్పు దిగిన "రామగుండం" పోలీస్ బాస్!!

● ఫిర్యాదు దారుల వద్దకే వెళ్లిన కమిషనర్ ఆఫ్ పోలీస్

● హోదా న్యాయం చేయడం ద్వారానే అని నిరూపిస్తున్న సీపీ



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఫిబ్రవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)**స్టెప్పు దిగినారు "రామగుండం" పోలీస్ బాస్. వివరాల్లోకి వెళితే.... రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్ సోమవారం తన కార్యాలయానికి ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఫిర్యాదు దారుల వద్దకే వెళ్లి ఫిర్యాదులను స్వీకరించి తక్షణ న్యాయం చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. సాధారణ అధికారిలాగా ఫిర్యాదుదారుల వద్దకే వచ్చి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్ ఆఫ్ పోలీసు గొప్ప మనసున్న ఆఫీసర్ అని ప్రశంసించారు. హోదా న్యాయం చేయడం ద్వారానే అని నిరూపిస్తున్న సీపీ, ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షాలు అందరిపై సంపూర్ణంగా ఉండాలి

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**దుండిగల్ ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...శ్రీ మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, అమురం గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలి!!

సురక్షితమైన నీటి కోసం బ్లీచింగ్, క్లోరినేషన్ చేపట్టాలి

ఉపరితల జలాశయాలను నిత్యం శుభ్ర పరచాలి

జిల్లా ఆదనపు కలెక్టర్ అరుణ శ్రీ



**పెద్దపల్లి/ రామగుండం: ఫిబ్రవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలి అని రామగుండం నగరపాలక సంస్థ సంబంధిత అధికారులకు సూచించారు జిల్లా ఆదనపు కలెక్టర్, రామగుండం పూర్తి అదనపు బాధ్యతల కమిషనర్ జె.అరుణశ్రీ. ఈ మేరకు సోమవారం ఆమె రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్లో సుడిగాలి పర్యటన చేసి వివిధ వాటర్ ట్యాంకులను, నీటి జలాశయాలను పర్యవేక్షించారు. సురక్షితమైన నీటి కోసం బ్లీచింగ్, క్లోరినేషన్ చేపట్టాలి అని అధికారులకు సూచించారు. ఉపరితల జలాశయాలను నిత్యం శుభ్ర పరచాలి అని ఆదేశించారు. అలాగే మురుగునీటి కాలువలను, సిసి రోడ్లను పరిశీలించారు. వీధి దీపాలు వెలిగేలా, ఇబ్బంది ఉన్నచోట తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

## సప్తాహ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 17 (వార్తాప్రభ ప్రతినిధి)**జైనథ్ మండలం ఆకుర్ల గ్రామంలో బాజిరావు బాబా సప్తాహ ముగింపు వేడుకలను ఘనంగా జరిపారు.గత వారం రోజులుగా సప్తాహ ను పురస్కరించుకుని వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కాగా ముగింపు సందర్భంగా నిర్వహించిన శోభయాత్రలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు గ్రామస్థులు సాదర స్వాగతం పలికారు.ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా గ్రామంలో వేడుకలను ఘనంగా జరపడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కర్ణాకర్ విజయ్, గంగాధర్,శివ గ్రామస్తులు తదితరులున్నారు.

# ఎడిటోరియల్

## ఎవరు ఎటువైపో..? కూటముల్లో 'మహా' గందరగోళం

పెద్ద రాష్ట్రం.. కీలక నగరాలు.. రెండు జాతీయ పార్టీలు.. నాలుగు ప్రాంతీయ పార్టీలు.. అన్నీ బలమైనవే.. బహుశా దేశంలో మరే రాష్ట్రంలోనూ పరిస్థితి మహారాష్ట్రలో కనిపిస్తుంటుంది. శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లు మూడేళ్లలో రెండు ముక్కలు కాగా.. వేరుపడిన ఆ ముక్కలే ప్రధాన పార్టీలయ్యాయి. ఇక గత ఏడాది జరిగిన ఎన్నికల్లోనూ విజయం సాధించాయి. ప్రభుత్వంలోనూ భాగమయ్యాయి. అయితే, మహారాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు గందరగోళంగా మారాయి. కేంద్రంలో అధికారంలో ఉన్నది బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ. అయితే, మహారాష్ట్రలో ఉన్నది మాత్రం బీజేపీ సారథ్యంలోని మహాయుతి. గత ఏడాది ఎన్నికల్లో మహాయుతి నెగ్గగా.. కాంగ్రెస్, ఎన్సీపీ (శరద్ పవార్), శివసేన (ఉద్ధవ్) పార్టీల మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) ఘోరంగా ఓడింది. తాజాగా ఈ రెండు కూటముల్లోని పార్టీల నేతల వ్యవహార శైలి చర్చనీయాంశం అవుతోంది. కార్యకర్తల్లో అయోమయానికి దారితీస్తోంది. మహాయుతిలో మహారాష్ట్ర సీఎంగా పనిచేసి.. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న శివసేన అధినేత ఏక్ నాథ్ శిందేను ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ ప్రశంసించగా.. సీఎం దేవేంద్ర ఫడణవీస్ తో శివసేన (ఉద్ధవ్) వర్గం భేటీ అవడమే దీనికి కారణం. నవంబరులో జరిగిన ఎన్నికల్లో మహాయుతి, మహా వికాస్ అఘాడీ హోరాహోరీగా తలపడ్డాయి. మహాయుతి ఘన విజయం తర్వాత సీఎం అభ్యర్థి విషయంలో అధికార కూటమిలో, ఓటమిపై ప్రతిపక్ష కూటమిలో విభేదాలు తలెత్తాయి. అవన్నీ సర్దుకున్నా మళ్లీ రాజకీయ ప్రత్యర్థులతో భేటీలు చర్చలకు తావిస్తున్నాయి. ఫడణవీస్ తో శివసేన (ఉద్ధవ్) నేతలు మూడుసార్లు సమావేశమయ్యారు. మాజీ సీఎం ఉద్ధవ్ కుమారుడు, పార్టీ కీలక నేత ఆదిత్య ఠాక్రే రెండుసార్లు భేటీ అయ్యారు. ఫడణవీసే శివసేను చీల్చారని గతంలో తీవ్రంగా ఆరోపించారు ఉద్ధవ్ వర్గం నేతలు. సీఎం ఫడణవీస్ మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రేతోనూ భేటీ అయ్యారు. మామూలుగా అయితే ఇదేమంత విషయం కాదు. మహారాష్ట్రలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో కీలకంగా మారాయి. దీంతో రెండు కూటముల్లోని పార్టీలు ప్రత్యర్థి పార్టీలతో అంటకాగుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మీరు దారికి రాకుంటే వేరే మార్గాలు ఉన్నాయని భాగస్వాములను హెచ్చరికలు పంపడానికే ఈ సమావేశాలు అని అనుమానాలను వారు వ్యక్తం చేస్తున్నారు. ఇన్‌ఛార్జ్ మంత్రుల నియామకంతో అధికార కూటమిలో విభేదాలు పెరిగాయి. తమ మంత్రులకు అవకాశం ఇవ్వలేదని శివసేన తప్పుబట్టింది. దీంతో బీజేపీ మంత్రుల నియామకం ఆగిపోయింది. ఇక మహా వికాస్ అఘాడీలో పార్టీల మధ్య మరిన్ని సమస్యలున్నాయి. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఏక్‌నాథ్ శిందేను శరద్ పవార్ పొగడడాన్ని శివసేన (ఉద్ధవ్) నేత సంజయ్ రౌత్ తీవ్రంగా తప్పుబట్టారు. రెండు రోజుల తర్వాత దిల్లీ వెళ్లిన ఆదిత్య ఠాక్రే.. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ ను కలిశారు. అక్కడే ఉన్న శరద్ పవార్ ను మాత్రం కలవలేదు. కాగా, చాలా మంది శివసేన (ఉద్ధవ్) నేతలు ఎన్నికల్లో ఒంటరిగా వెళ్దామని ఉద్ధవ్ ఠాక్రేకు చెబుతున్నారు.

## గణిత ఉపాధ్యాయుడు మోహనరావుకు డాక్టరేట్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17 (వార్తా ప్రభ ప్రతినిధి):-** మూలపాడు జడ్పీ హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడు కొచ్చర్ల మోహనరావు కు డాక్టరేట్ లభించింది. రోల్ ఆఫ్ టీచర్ కాంపిటెన్సీస్ అండ్ యాటిట్యూడ్ ఇన్ రిలేషన్ టు పెర్ఫార్మెన్స్ ఆఫ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ ఇన్ ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' పేరుతో సమర్పించిన పరిశోధనా గ్రంథానికి తెలంగాణ రాష్ట్రంలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రకటించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. పీహెచ్ డీ పరిశోధనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో మాధ్యమిక విద్యా స్థాయిలో 9,10 తరగతుల విద్యార్థుల గణిత శాస్త్ర అభ్యసన సామర్థ్యాలు, ఫలితాలు మరియు ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాలపై డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ శాఖాధిపతి ప్రొఫెసర్ జి. మేరీ సునంద పర్యవేక్షణలో ఈ నెల 13న పరిశోధనా గ్రంథాన్నిడాక్టరేట్ సర్టిఫికెట్ అందుకుంటున్న గణిత ఉపాధ్యాయుడు కొచ్చర్ల మోహనరావు సమర్పించినట్లు చెప్పారు. సదస్సులో మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ముస్తాక్ అహ్మద్ పటేల్ బాహ్య పరిశీలకుడిగా వ్యవహరించినట్లు తెలిపారు. డాక్టరేట్ సాధించిన ఉపాధ్యాయుడు మోహన రావును ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## సుప్రీమ్ దైవము

భగవంతుని కార్యము
నిర్లక్ష్యం చేయొద్దు
చేయుట ఉపకారము
ఎన్నడూ మరువవద్దు
విలువైనది సమయము
చేసుకోకు వ్యర్థము
అతి చిన్నది జీవితము
చేసుకొనుము సార్థకము
నేర్చుకున్న విద్యలు
ఎంతో ఉపయోగము
కలిగియున్న విలువలు
కలుగజేయు గౌరవము
దేవునితో ఆటలు
ఎప్పుడూ ఆడొద్దు
నాశనమగు బ్రతుకులు
విరోధము వద్దు వద్దు
మహోన్నతుడు దేవుడు
పరికింప స్వయంభవుడు



ఆశ్రయించిన వారికి
ఇల ఆపద్బాంధవుడు
దైవాన్ని నమ్మితే
మనశ్శాంతి ఖాయము
మనసారగ! వేడితే
ఉండును! అతిసమీపము

**గద్వాల సోమన్న,**
9966414580

# పంచాయతీ ఛాంపియన్స్ సమగ్ర గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి చేయాలి

● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ● హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ పూర్తైన 33 మంది పంచాయతీ ఛాంపియన్స్ తో సమావేశం ● ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పంచాయతీ ఛాంపియన్స్ కి దిశా నిర్దేశం ● కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో యువతకు శిక్షణ ● గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శిక్షణ పూర్తిచేసిన పంచాయతీ ఛాంపియన్స్







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికి చేరుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయం వికసిత్ భారత్ సాధించాలంటే గ్రామాభివృద్ధితోనే సాధ్యం. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమైన ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండేవిధంగా పంచాయతీ ఛాంపియన్స్ సమగ్ర గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. వికసిత్ పంచాయిత్ లో భాగంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా సమగ్ర గ్రామాభివృద్ధికి కావాల్సిన శిక్షణ పూర్తి చేసిన 33 మంది పంచాయతీ ఛాంపియన్స్ తో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. లో ఆదివారం సమావేశం అయ్యారు. ఫిబ్రవరి 10 నుంచి 16 వరకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో సమగ్ర గ్రామాభివృద్ధికి శిక్షణ తీసుకుని పంచాయతీ ఛాంపియన్స్ గా తయారైన 33 యువకులకి ఎంపి కేశినేని శివనాథ్, ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఐ.ఎ.ఎస్ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం వారికి ఎంపి కేశినేని శివనాథ్ దిశానిర్దేశం చేసినట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి కావాల్సిన అన్ని రంగాల్లో సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న పంచాయతీ ఛాంపియన్స్ తమ తమ గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ప్రజంటేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి అధికారులు, ఎంపి కేశినేని శివనాథ్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇంటికో పారిశ్రామికవేత్తని తయారు చేయటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. చదువుకున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. యువతకు ఉపాధి మార్గం కల్పించే కేంద్ర పథకాలపై గ్రామంలోని నిరుద్యోగ యువతకు అవగాహన పెంచాలన్నారు. వారందర్నీ చిన్న చిన్న పెట్టుబడులతో ఎక్కువ లాభాలు అర్జించే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ఛాంపియన్లపైనే ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత వుందన్నారు. ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయటానికి విద్య, ఉపాధి కల్పన,మహిళా సాధికారత, గ్రామీణ విద్య, ఆరోగ్యంపై దృష్టి, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జి పీడీపీ) రూపొందించడం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నిర్వహణ, స్వచ్ఛ గ్రామ - హరిత గ్రామ అభివృద్ధి, డిజిటల్ సేవల ద్వారా పంచాయతీ పరిపాలన, ఫ్రెండ్లీ విమెన్ , గ్రౌండ్ వాటర్ స్టోరేజ్ కల్పన కు పెద్ద పీట వేస్తూ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధి కి పాటుపడాలన్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని 295 గ్రామాల జరిగే అభివృద్ధి దేశానికి రోల్ మోడల్ గా నిలబడాలన్నారు. పలు ఎన్జీవోలతో కలిసి నాలుగు నియోజకవర్గాల్లో శానిటరీ నాప్కిన్స్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే పంపిణీ చేసేందుకు ఏర్పాటు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన జీడీపీ లక్ష్యం 15శాతం వృద్ధి సాధించటానికి కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ ద్వారా పెంచుకున్న అవగాహనతో గ్రామాలకు కావలసిన సౌకర్యాలు,వనరులపై నివేదికలు తయారు సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా సీ.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లాలోని పీ.హెచ్.సి ల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తన సొంత నిధులతో ఎన్టీఆర్ జిల్లాలోని 194 ప్రభుత్వ పాఠశాల మైదనాల ఆధునీకరించి...లాంగ్ జంప్ పిట్స్ సిద్ధం చేయించటం తోపాటు, విద్యార్థుల ఆడుకునేందుకు 8 రకాల క్రీడా పరికారాలతో కూడిన స్పోర్ట్స్ కిట్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఐ.ఎ.ఎస్, సి.ఐ.ఎ.టి.ఎస్.జె సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహ్మద్ ఖాన్, సి.పి.ఆర్.డి.పి అండ్ ఎస్.ఎస్.డి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, సి.ఐ.ఎ.టి.ఎస్.జె అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. సి. ఖతిరేసన్, ప్రాజెక్ట్ టీమ్ లీడర్ దిలీప్ కుమార్ పాల్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.ఆర్.రమేష్, అసోసియేట్ ప్రొఫెసర్ పార్థ ప్రతీమ్ సాహు, అసోసియేట్ ప్రొఫెసర్ అనురాధ పల్లా, ఎన్.ఐ.ఆర్.డి అధికారి మురళీకృష్ణ, ఎన్.ఐ.ఆర్.డి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్స్ సొంగా సంజయ్ వర్మ, జి.వి.నరసింహారావు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం !!

వైసిపి సీనియర్ నేత, జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్




**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తూ తుని,పాలకొండ,పిడుగు రాళ్ళ మున్సిపాలిటీలతో పాటు రాష్ట్రంలోని అనేక చోట్ల టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను,దౌర్జన్యాలను ప్రజాస్వామ్య వాదులు ప్రతీ ఒక్కరూ ఖండించాలని వైఎస్ఆర్ సిపి సీనియర్ నేత,జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దీన్ అన్నారు.తునిలో వైసిపికి పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ వైసిపి కౌన్సిలర్లని భయభ్రాంతులకు గురిచేసి తమ వైపులాక్కుని తుని మున్సిపల్ పగ్గాలను చేపట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని గౌస్ మొహిద్దీన్ అన్నారు.జిల్లా వైసిపి అధ్యక్షుడు దాడిశెట్టి రాజాపై,స్థానిక మున్సిపల్ ఛైర్మెన్ ఇంటిపై దాడికి పాల్పడేవిధంగా తునిలో టిడిపి అరాచకానికి పాల్పడుతోందని అన్నారు.టిడిపికి ఒక్క కౌన్సిలర్ కూడా లేని పిడుగురాళ్ళ,పాలకొండ మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు టిడిపి ఎంఎల్ఏ యరపతినేని శ్రీనివాసరావు,యనమల రామకృష్ణుడుల డైరెక్షన్ లో జరు అరాచకం కూటమి ప్రభుత్వ నీచ బుద్ధిని బయటపెడుతోందని అన్నారు.పిడుగురాళ్ళలో వైసిపి పక్షాన 33 మంది కౌన్సిలర్లు గెలిస్తే,ఒక్క కౌన్సిలర్ కూడా లేని టిడిపి మునిసిపాలిటీని హస్తగతం చేసుకునే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం కాదా అని గౌస్ మొహిద్దీన్ ప్రశ్నించారు? విజ్ఞులైన ప్రజలు అన్ని గమనిస్తున్నారని, పాలనను గాలికి వదిలి దాడులు,దౌర్జన్యాలు,అక్రమ అరెస్టులతో,విందులు,వినోదాలతో కాలం గడుపుతున్న కూటమి ప్రభుత్వానికి తగిన సమయంలో బుద్ధి చెపుతారని ఈ సంధర్భంగా గౌస్ మొహిద్దీన్ హెచ్చరించారు.

# అక్కినేని నాగేశ్వరావు పార్క్ ని అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోండి

● విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు







**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 10వ డివిజన్, పటమటలో నూతనంగా ఏర్పాటుచేసిన అక్కినేని నాగేశ్వరరావు పార్కును త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా పటమట, పంట కాలువ రోడ్, బెంజ్ సర్కిల్, ఈనాడు ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పటమటలలో దాదాపు 50 సెంట్లు విస్తీర్ణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అక్కినేని నాగేశ్వరరావు పార్కులో, కాలుష్యాన్ని తగ్గించే విధంగా కనులు విందులు చేసే వివిధ రకాల మొక్కలతోపాటు పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ సౌకర్యాలతో ఆహ్లాద భరితంగా ఉంటుందని తెలిపారు. ఇంకాను ఏమన్నా పనులు ఉన్నచో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బెంజ్ సర్కిల్, ఈనాడు, పటమట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు. పంట కాలువ రోడ్లో, మాన్ హెూల్ తెరిచి ఉండటం చూసి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, వెంటనే మాన్ హెూల్ ను మూసేయాలని అధికా రులను ఆదేశించారు. డ్రైన్ లను పరిశీలించి ఫ్లోటింగ్ గార్బేజ్ ను, ఎప్పటికప్పుడు పరిశుభ్రపరచాలని అధికారం ఆదేశించారు.ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపీనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్రా ఫార్మసీ కళాశాలలో వృత్తి కోర్సులపై అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 17(వార్తా ప్రభ ప్రతినిధి):-** స్థానిక నిమ్రా ఫార్మసీ కళాశాలలో వృత్తి విద్యా కోర్సులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం నాడు కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ కు చెందిన బ్రానిక్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రంజిత్ దుగ్గిరాల, మేనేజర్ రవి ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వృత్తివిద్యా కోర్సుల ద్వారా భవిష్యత్తును విజయవంతంగా మలుచుకోవచ్చని, ముఖ్యంగా ఫార్మా కోడర్స్, డ్రగ్స్ సేఫ్టీ, మార్కెట్ రీసెర్చ్ ఎనలిస్ట్, బిజినెస్ డెవలప్మెంట్ లాంటి వివిధ నూతన కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ కృష్ణ, ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కోలా విజయరాజ రాజేశ్వరి, సుస్మిత అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీభవానీ హాస్పిటల్ లో ఊపిరితిత్తుల మరియు శ్వాస సంబంధిత వ్యాధులఉచిత వైద్య శిబిరము

**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శ్రీ భవాని మల్టీ స్పెషాలిటి సెంటర్ హాస్పిటల్ ల్లో. ఈ నెల17 నుండి 25 వరకుసమయం : సాయంత్రం 4గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పి ఎఫ్ టి (ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష) కూడా ఉచితముగా చేస్తున్నారు.అపాయింట్మెంట్ కొరకు సంప్రదించవలసిన 7815810610,...0866-2411499, 241599 సంప్రదించాలని డాక్టరు దిలీప్ కుమార్ తెలిపారు.డాక్టర్ ఎన్ బాలకృష్ణ ఎమ్ బి బి ఎస్, ఎమ్ డి, (ఛాతి)ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు, అలర్జీ స్పెషలిస్ట్ దీర్ఘకాలిక దగ్గుఆస్తమ (ఆయాసం)తరచుగా జలుబు, తుమ్ములుఊపిరితిత్తులలో నిమ్ము చేరుటఊపిరితిత్తులలో నీరు చేరుట( సి ఓ పి డి)గురక గొంతులో గళ్ళ ఇరుక్కుపోవడం జ్వరంతో కూడిన దగ్గు, ఐ ఎల్ డి,సిగరెట్ త్రాగుటవలనఊపిరితిత్తులతో క్యాన్సర్,దగ్గులో రక్తం పడుట,అలర్జి క్షయ వ్యాధి (టి.బి.)వచ్చే అనేక రకముల వ్యాధులకు ఉచిత చికిత్స అందిస్తామని దిలీప్ కుమార్ వివరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఆధునీకరణ కు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర కు విరాళం అందజేసిన షేక్ షంషూర్



**కనిగిరి ఫిబ్రవరి 17 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి సోమవారం పామూరు మండల టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షంషూర్ 25 వేల రూపాయలు చెక్కును విరాళంగా అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్లోరైడ్ పీడితుల సహాయార్థం డయాలసిస్ సెంటర్ ఆధునీకరణ కోసం శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న కృషి విశేషమైనదని షేక్ షంషూర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతాన్ని ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి డయాలసిస్ సెంటర్ అభివృద్ధికి 25, వేల రూపాయలు విరాళంగా ఇచ్చిన షేక్ షంషూర్ ను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు, షేక్ హాజీ గౌస్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన నాయకులపై చర్యలు తీసుకోండి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశకు వినతిపత్రం అందజేసిన ఫెడరేషన్ నాయకులు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండల ప్రజాశక్తి విలేకరి ఎం.రామారావుపై ఆ మండల టీడీపీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు చేసిన దాడిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందజేయాలన్న ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం విజయవాడలో ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు, జర్నలిస్టు నాయకులు కలెక్టర్ జి.లక్ష్మీశని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా జర్నలిస్టులపై దాడులు తగ్గడం లేదన్నారు. మంచీ చెడుల విశ్లేషణలతో నిబద్ధతతో వార్తలు రాసే జర్నలిస్టులపై కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న దాడుల్ని నివారించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టర్కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, ఏపీఎంపీఏ రాష్ట్రనాయకులు శ్రీరామ్ యాదవ్, యేమినేని వెంకట రమణ, ఫెడరేషన్ జిల్లా నాయకులు వి.హరినారాయణరాజు, చొప్పా రాఘవేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకాలపై నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలి

**- పంచాయతీ చాంపియన్ లకు ఎమ్మెల్యే వసంత సూచన**



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17 (వార్తా ప్రభ ప్రతినిధి):-** యువతకు ఉపాధి కల్పించే కేంద్ర పథకాలపై గ్రామంలోని నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలని మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచించారు. హైదరాబాద్ ఎన్ఐఆర్డీలో శిక్షణ పొందిన జి.కొండూరు మండల యువత ఎనిమిది మంది పంచాయతీ చాంపియన్స్ గొల్లపూడిలో సోమవారం ఎమ్మెల్యే వసంతతో సమావేశమయ్యారు. అన్ని రంగాల్లో సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న పంచాయతీ చాంపియన్స్ తమ గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ఎమ్మెల్యే వసంతకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం, రెడ్డిగూడెం మండలాల యువతను కూడా శిక్షణకు సిద్ధం చేయాలన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. చదువుకున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. యువత చిన్నచిన్న పెట్టుబడులతో ఎక్కువ లాభాలు ఆర్జించే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత చాంపియన్లదేనన్నారు. ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కో - ఆర్డినేటర్ సొంగ సంజయ్ వర్మ, ఎస్సీ సెల్ మైలవరం నియోజకవర్గ అధ్యక్షుడు, టీమ్ లీడర్ కొత్తపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని నిరోధకత మరియు భద్రత - అత్యవసరం

● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగ్ని భద్రత మరియు అగ్ని నిరోధకత చాలా ముఖ్యమని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో శాఖధిపతులుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోగల అన్ని ఎస్టేట్, వి యం సి, జోనల్ కార్యాలయాల్లో పటిష్టమైన అగ్ని భద్రత కల్పించాలని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, 18 మీటర్ల కంటే తక్కువగా ఉన్న హెూటల్స్, రెస్టారెంట్స్, మిక్స్ ఆక్యుపెన్సి భవనాలు మరియు 15 మీటర్ల కంటే తక్కువగా ఉన్న కమర్షియల్ భవనాలు, స్కూల్స్, హాస్పిటల్స్ లలో ఫైర్ సేఫ్టీని పక్కాగా పరిశీలించాలని, అధికారులను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది సహకారంతో సిబ్బందిని పెంచి నగరంలో పరిశీలించాలని చేయాలని రీజనల్ ఫైర్ ఆఫీసర్ని ఆదేశించారు. బిల్డింగ్ కాంట్రాక్టర్స్ తో సర్కిల్ పరిధిలో సమావేశం నిర్వహించి, నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొరిగేటట్టు చర్యలు తీసుకోవాలని, సర్వీస్ ప్రొవైడర్స్ వాళ్ళ వైర్లు రోడ్ల పైన వేలాడకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ సిటీ ప్లానని ఆదేశించారు. నగరంలో ఉన్న మైనర్, మేజర్ మీడియం డ్రైన్ లలో ఎప్పటికప్పుడు పూడికలు తీస్తూ, ఎన్ని వీధులలో పూడికలు తీశారు, ఎంత కిలోమీటర్ల దూరం తీశారు వంటి విషయాలపై నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్ మరియు సానిటేషన్ సిబ్బంది సహకారంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో తరచుగా వ్యర్థాలు పడేసే ప్రదేశాలను ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య నిర్వాహణ కోసం ఉన్న వాహనాలను మరమ్మతులు చేయించి అన్నీ వాడేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. విధి వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించి, వారికి కల్పించే రుణాలు, సదుపాయాలు వంటి అంశాలపై బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ని ఆదేశించారు. నగరంలో అవసరమైన ప్రతి చోట హరితాన్ని పెంచాలని మొక్కలను నాటాలని కాలుష్యాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ ని ఆదేశించారు. ఆవులను రోడ్లమీద వదలకుండా యజమానుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని, వీధి కుక్కలకు వ్యాక్సినేషన్లు, ఆపరేషన్లు క్రమ తప్పకుండ చేస్తుండాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ను ఆదేశించారు. ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల అన్ని స్పోర్ట్స్ వసతులలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, మరమ్మతులు ఉన్నచో అవసరమైనవి ఏమన్నా ఉన్నచో వెంటనే చర్యలు తీసుకోవాలని స్పోర్ట్స్ డైరెక్టర్, ఎస్ ఈ (ప్రాజెక్ట్స్) ను ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సృజన, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ ప్రాజెక్ట్స్ పి సత్యకుమారి, సెక్రటరీ వసంతలక్ష్మి, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) పి వెంకటనారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ లత, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, అకౌంట్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మాదరి భాగ్య రెడ్డి వర్మ



మనిషిని మనిషిగా గౌరవించని సంస్కృతిపై సమర శంఖం పూరించి,కుల రక్కసిపై కన్నెర్ర చేసిన దళిత జాతి ఆత్మగౌరవ పతాక మాదరి భాగ్య రెడ్డి వర్మ.ఈయన 1888 మే 22వ తేదీన జన్మించారు.ఈయన అసలు పేరు భాగయ్య.ఈయన పేరులో చివర ఉన్న వర్మ అన్న పదం ప్రజలు ఇచ్చిన బిరుదు.ఈయన తెలుగు రాష్ట్రాలలో దళిత ఉద్యమాలకు ఆద్యుడు.'పంచములం కాదు ఈ దేశ మూలవాసులం'అని ఎలుగెత్తి చాటిన 'దక్కన్ పూలె' భాగ్య రెడ్డి వర్మ.ఈయన మంచి వక్త.1906 నుండి1931 మధ్య కాలంలో దాదాపు 3,348 ఉపన్యాసాలనిచ్చాడు.అంటరాని తనం అడుగడుగునా అవమానించింది.'మేము అంటరాని వాళ్ళం కాదు,ఈ దేశమున మూలవాసులం' అని గర్జించి చెప్పేవాడు.బాలికల చదువు ప్రాముఖ్యతను గుర్తించి బాలికల విద్య కోసం 26 పాఠశాలలు నిర్మించి నిర్వహించాడు.1925లో ప్లేగు, కలరా వంటి భయంకర అంటువ్యాధులతో భాగ్యనగర ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే 'స్వస్తి సేవా దళ్' సంస్థను ఏర్పాటు చేసి,ప్రాణాలకు తెగించి అంటువ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడేందుకు వైద్య సేవలందించారు.అంటువ్యాధులతో ఊరూ పేరూ లేకుండా పోయిన అనాథ శవాలను గుర్తించి దహన సంస్కారాలు చేసాడు.విజయదశమి రోజున బలి ఇచ్చిన గొర్రెను చూసి ఆయన ఎంతో కలత చెందాడు.ఆనాటి నుంచీ ఆయన శాఖాహారి అయ్యాడు.అంతేకాదు ఆయన ప్రారంభించిన "జగన్‌మిత్ర మండలి"లో సభ్యత్వం పొందేవారు మాంసం తినకూడదనీ,మద్యం సేవించ కూడదనీ,పొగకూడా తాగకూడదనే నిబంధన అమలు చేశాడు.'దక్కన్ హ్యుమ్యనిటేరియన్ లీగ్' అనే సంస్థ స్థాపించి,జీవహింస చేయరాదని ప్రచారం చేశాడు. జంతుబలిని నిషేధించాలని నిజాం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.దక్షిణ భారతదేశంలో నివసించే రాజ్యం జాతులైన పర్యాయలను పంచములు అంటూ అగౌరవంగా పిలిచే పద్ధతికి స్వస్తి పలకాలని భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి వల్ల 1922 మార్చి 25న నాటి మద్రాసు ప్రభుత్వం దీనికి సంబంధించిన జీవో నెంబర్ 817 ను జారీ చేసింది.1931లో లక్నోలో జరిగిన నిమ్నవర్గాల జాతీయ సదస్సులో యావత్ దేశ దళిత వర్గాల భవిష్యత్తును మలుపుతిప్పే కీలకమైన ప్రతిపాదన చేశారు.దేశంలోని 7కోట్లమంది దళితుల సమస్యలు బ్రిటిష్ ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడానికి లండన్‌లో జరిగే రెండవ రౌండ్‌టేబుల్ సమావేశానికి అంబేద్కర్‌ని ప్రతినిధిగా పంపాలని ప్రతిపాదించి,ఆ తీర్మాణాన్ని ఆమోదింపచేశారు.అంబేద్కర్ నడిపిన ఉద్యమాలకు సాంఘిక భావం తెలిపిన సహృదయుడు.అస్పృశ్యతను పాటించే వైదిక ధర్మానికి వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన బౌద్ధ ధర్మాన్ని పాటించారు.ప్రతీ సంవత్సరం 'బుద్ధ జయంతి'ని ఘనంగా నిర్వహించేవాడు.భాగ్యరెడ్డి వర్మ అవిశ్రాంతంగా సాగించిన ఉద్యమాల రీత్యా క్షయ వ్యాధికి గురై అస్వస్థతతో 18 ఫిబ్రవరి1939 న మరణించారు.

**కొల్లాబత్తుల సూర్య కుమార్.**

## కొండపల్లి అభివృద్ధి చెందాలంటే రహదారి విస్తరణ తప్పదు

● ముక్తకంఠంతో నినదించిన అఖిలపక్ష నేతలు
● చిత్తశుద్ధితో రహదారి విస్తరణకు నిధులు మంజూరు చేయించాలని ఏకగ్రీవ తీర్మానం





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17 (వార్తా ప్రభ ప్రతినిధి):-** భావి తరాల భవిష్యత్ కోసం గృహ, వ్యాపార సంస్థల యజమానులు, ప్రజల సహకారంతో కొండపల్లి పట్టణ ప్రధాన రహదారి విస్తరణ చేపట్టాల్సిందేనని అఖిలపక్ష నేతలు ముక్తకంఠంతో కోరారు. కొండపల్లి పట్టణ ప్రధాన రహదారి విస్తరణపై స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అన్ని రాజకీయ పార్టీలు, పుర ప్రముఖులతో కలిసి సోమవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నుంచి భద్రాచలం వరకు ఒకప్పుడు స్టేట్ హైవేగా ఉన్న ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు జరిగేవని, ఆ తర్వాత బైపాస్ ఏర్పడిన తరువాత ఈ రోడ్డుపై బస్సుల రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు. బీ కాలనీ నుంచి ఎర్ర బ్రిడ్జి జాతీయ రహదారి వరకు రెండు కిలోమీటర్ల రోడ్డులో ఒకప్పటి వెంకటేశ్వర థియేటర్ నుంచి ప్రజా వైద్యశాల, డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ వరకు చాలా ఇరుకుగా, అధ్వానంగా ఉందని, ఎదురుగా వాహనం వస్తే తప్పుకునే పరిస్థితి లేదన్నారు. చిన్నచిన్న గ్రామాల్లో సైతం రోడ్లు వెడల్పుగా ఉన్నాయని, కొండపల్లి పట్టణంలో మాత్రం ఇరుకు రోడ్లతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో రహదారి అభివృద్ధి, విస్తరణపై కలిసికట్టుగా శాసన సభ్యుడు, పార్లమెంట్ సభ్యుడు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. రహదారి విస్తరణకు తాము సంపూర్ణ సహకారం అందిస్తామని ముగ్గురు ప్రముఖ వైద్యులు ప్రకటించారు. సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కౌన్సిలర్ వాసు, మాజీ ఎంపీపీ చెరుకు మాధవరావు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు మిక్కిలి శరభయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, ఎం.ఎ.హైదర్, పల్లపోతు బ్రహ్మాజీ, ఎం.డి.బేగ్, సీపీఎం నాయకులు బాషా, ఎల్.పార్వతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.సీతారామారావు, డాక్టర్ గంగా మధుసూదనరావు, డాక్టర్ అబ్దుల్ సత్తార్, డాక్టర్ బి.దేవదాస్ రెడ్డి, దేవినేని కిషోర్ కుమార్, మానస రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వెంకయ్యనాయుడు మనుమడి వివాహ రిసెప్షన్ వేడుక



**నెల్లూరు, ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనుమడు చి. ఇమ్మణ్ణి విష్ణు, చి. ల.సౌ. సాత్విక ల వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం నెల్లూరు లోని వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్ట్ లో వైభవోపేతంగా జరిగింది.వివిధ రాజకీయ పక్షాల వివిధ రంగాల ప్రముఖులు, పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, బంధు మిత్రులు, పెద్ద సంఖ్య లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అదే విధంగా ప్రముఖ న్యాయవాది, బీజేపీ సీనియర్ నేత జూపూడి రంగరాజు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు లు నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న చిత్రం

## రాష్ట్ర కమిటీ నిర్ణయాన్ని ధిక్కరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవు

### టి.యు.డబ్ల్యూ. జే. (143) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్



**కూకట్ పల్లి,ఫిబ్రవరి 17(వార్తప్రభ):**తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో టి జెఎఫ్ ఉద్యమ సంఘంగా, తదనంతరం టి.యు.డబ్ల్యూ. జే గా రూపాంతరం చెంది క్రమ శిక్షణ గల సంఘం గా ముందుకు సాగుతుంది. యూనియన్ కూకట్ పల్లి కార్యవర్గం రద్దయిన నేపథ్యంలో నూతన కార్యవర్గం నియామక ప్రకటన తాజాగా రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ,ప్రధాన కార్యదర్శి అస్నాని మారుతీ సాగర్ ల చేతుల మీదుగా వెలువడింది. గత కమిటీ పనితీరు సరిగా లేనందున, ఇతర వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని పని చేసే బాధ్యులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కమిటీ గత కొంతకాలం క్రితమే నిర్ణయం తీసుకుంది .టీజేఎఫ్ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు అవకాశం ఇస్తే బాగుంటుందని రాష్ట్ర కమిటీ ఒక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలో కమిటీ కూకట్ పల్లి కి చెందిన యూనియన్ సీనియర్ నాయకులు రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్ళి వారికి బాధ్యతలు ఇప్పించడం జరిగింది. త్వరలో యూనియన్ మొదటి నుంచి పని చేస్తున్న క్రియాశీలక సభ్యులందరితో చర్చించి మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని బాధ్యులు తెలిపారు. అయితే ఇక్కడి సంఘంలో సభ్యులుగా ఉన్న ఒకరిద్దరు, సభ్యులు కానీ మరి కొందరిని తీసుకెళ్ళి రాష్ట్ర అధ్యక్షుల ని కలిసి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేయడం జరిగిందనీ,. ఇలాంటి చర్యలు యూనియన్ నియమావళికి విరుద్ధంగా, క్రమశిక్షణ రహితంగా ఇష్టానుసారంగా అనని మాటలను అన్నట్లు ప్రచారం చేసి మానసిక ఆనందం పొందుతున్న వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని రాష్ట్ర కమిటీ ప్రకటన విడుదల చేసింది. యూనియన్ అంతర్గత వ్యవహారాలను అంతర్గతంగా చర్చించుకోవాలి తప్ప, బహిర్గత పర్చి క్రమశిక్షణ ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ, అంతేకాకుండా యూనియన్ నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియాలో సంఘ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తూ నూతన కమిటీ రద్దయినట్లు ప్రకటన చేయటం ఆక్షే పనీయం మని పేర్కొంది. యూనియన్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండని వారు యూనియన్ లో స్థానం ఉండదనే విషయాన్ని తెలుసుకుంటే మంచిదనీ,.సంఘ నియమావళిని ఇదే రకంగా ఉల్లంఘించిన ఎడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందననే విషయాన్ని వెల్లడిస్తూ, త్వరలోనే టీయూడబ్ల్యూజే సభ్యులుగా ఉన్న అందరం కలిసి పూర్తిస్థాయి కమిటీని నిర్మించుకుందామని, ఈ ప్రాంతం నుంచి రాష్ట్ర బాధ్యులుగా కొనసాగుతున్న వారు ప్రకటన లో తెలిపారు. ఈ ప్రకటనలో వెలువడిన తర్వాత సైతం ఎవరైనా సోషల్ మీడియా వేదిక ద్వారా తప్పుడు ప్రచారం చేస్తే తప్పనిసరిగా కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర బాధ్యులు ఆర్కే దయాసాగర్ ఆ ప్రకటన లో హెచ్చరించారు.

## కుటుంబ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి- కమిషనర్ రాజు




**మల్కాజిగిరి ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారికి ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 16 నుండి 28 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ల వార్డు కార్యాలయాలలో అధికారులు అందుబాటులో ఉంటారని, తమ దరఖాస్తు ఫారంలను పూర్తిచేసి తమ ఏరియా వార్డు కార్యాలయాలలో అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజాపాలన దరఖాస్తు ఫారంలు వార్డు కార్యాలయాలలో, మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి. లేదా ప్రభుత్వ వెబ్ సైట్ http://seeepcsurey .cgg.gov.in నుండి ప్రజా పాలన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని, దరఖాస్తు పూర్తి చేసి మున్సిపల్ కార్యాలయంలో లేదా వార్డు కార్యాలయాలలో అందజేయాలని సూచించారు, సర్వేలో పాల్గొనని కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా వచ్చి వివరాలను అందజేయాలని కమిషనర్ కోరారు.

## నా భార్యను నాకు అప్పగించండి... భర్త ఆవేదన



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, తన భార్యను ఆమె బంధువులు బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన లాడెన్(24) అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్యను తనకు అప్పగించేలా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ గ్రామానికి చెందిన సంధ్య(23) తానూ ప్రేమించి పెళ్లి చేసుకున్నామని, తప్పుడు కేసులు పెట్టడంతో నెల రోజుల నుండి తన భార్యను సఖీ సెంటర్ లో ఉంచారని, ఇద్దరి ప్రూఫ్స్ చెక్ చేసి ఆమెను పంపుతామన్నారని ఇదే విషయమై సోమవారం కొత్తగూడెం కోర్టుకు వచ్చిన తన భార్యను మాట్లాడుతామని చెప్పి పక్కకు తీసుకెళ్లిన ఆమె బంధువులు బలవంతంగా కారులో ఎక్కించుకుని కిడ్నాప్ చేశారని తెలిపాడు. కాగా తన భార్య సంధ్య గర్భవతి అని ఆమెను వారి బంధువులు ఎం చేస్తారో అనే భయాందోళన వ్యక్తం చేస్తూ పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తన భార్యను తనకు అప్పగించాలని పోలీస్ లకు ఫిర్యాదు చేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 5 బిల్డింగులను సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు.

● అక్రమం భవనాల నిర్మాణదారులకు నోటీసులు.
● ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిస్థితి లేదు.




**కూకట్ పల్లి,ఫిబ్రవరి, 17(వార్తప్రభ):**కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిల్ పరిధిలో జిహెచ్ఎంసి అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో గతంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగులుగా వెలిశాయి. దీంతో స్థానిక ప్రజలు పలు అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో మూసాపేట్ సర్కిల్ అధికారులు దిద్దుపాటి చర్యలకు దిగుతున్నారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 5 బిల్డింగులను జిహెచ్ఎంసి అధికారులు






సోమవారం సీజ్ చేశారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలోని బాలానగర్ లో రెండు అక్రమ నిర్మాణాలను , భరత్ నగర్ లో మరో రెండు అక్రమ నిర్మాణాలను, ఖైత్లపూర్ లో మరో అక్రమ నిర్మాణంతో మొత్తం ఐదు అక్రమం భవ నాలను సీజ్ చేసి నిర్మాణదారులకు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. భవన నిర్మాణదారులు తీసుకున్న అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు తప్పవని సూచించారు. అక్రమ నిర్మాణదారులకు ముందస్తు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడంతో భవనాలను సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూసాపేట్ సర్కిల్ పరిధిలో పలుచోట్ల నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి అధికారులు

## శివాలయానికి వెండి మకర తోరణం ప్రధానం చేసిన మాజీ మంత్రి వనమా

## ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన పూజారులు

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు దంపతులు సోమవారం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలోని శివాలయానికి



## మానవతా గుడివాడ సంస్థ వారిచే ఉచిత కండ్ల జోళ్ళు పంపిణి..



గుడివాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :మానవతాశాఖ, గుడివాడ వారు 47 మందికి (గత ఆదివారం కళ్ళపరీక్షలు చేయించుకోగా, అర్హులైనవారికి) ఉచితంగా కండ్లజోళ్ళు, డాక్టర్లు, గుడివాడ వైస్ ప్రసిడెంట్ దండమూడి సీతారామస్వామి, తుమ్మలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు గార్ల ఆధ్వర్యంలో తుమ్మలపల్లి గ్రామంలో పంపిణీ చేశారు. గ్రామపెద్దలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేషంట్సు అందరూ కండ్ల జోళ్ళు తీసికొని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గుడివాడ వారికి ధన్యవాదాలు తెలిపారు. దండమూడి సీతారామస్వామి గారు డాక్టర్లను దగ్గర వుండి గ్రామానికి తీసికొని వెళ్ళి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మానవతా కార్యదర్శి నందమూరి పద్మజ, సభ్యులు కోన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు..



గుడివాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : స్థానిక కోతి బొమ్మ సెంటర్ లోని ప్రభావతి గార్డెన్స్‌లో గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు డా. తిపిర్నేని లక్ష్మీ పెరుమాళ్ళు, కీర్తిశేషులు ప్రభావతి, కీర్తిశేషులు చలసాని చౌదరి రాయన్ గార్ల జ్ఞాపకార్థం డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి పెదఅవుటపల్లి వారి సహకారంతో నిర్వహించిన మెడికల్ క్యాంపులో సుమారు 60 మంది బాధితులు వైద్య సేవలను పొందారు. ఈ క్యాంపులో గుండె మరియు నరముల వ్యాధులకు సంబంధించిన విభాగాలకు చెందిన డా॥ శ్రీహరి, డా॥ రామకృష్ణ, డా॥ ఎస్.కె.కరీమ్ మరియు డా॥ పి.మదనిక లు వైద్య సేవలను అందించారు. వైద్య సేవలు పొందిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడమేకాక, బి.పి., షుగరు, ఈసిజి మొదలగు పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్ బాబు, ట్రెజరర్ నరహరిశెట్టి ప్రసాద్, పూర్వ అధ్యక్షులు సి.సూర్యచంద్రరావు, పి.రామకృష్ణ, కె.వెంకటేశ్వరరావు, ఎమ్.రమణ మూర్తి సభ్యులు ఎ.మహదేవ దేశాయ్ మరియు వైద్య కళాశాల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ స్వామి, నర్సింగ్ విద్యార్థినీలు, ఫార్మసీ అసిస్టెంట్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ లక్ష్మీ గణపతి హెూమం..



గుడివాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : స్థానిక మెయిన్ రోడ్ లో వెంచేసియున్నా శ్రీ విఘ్నేశ్వరస్వామివారి దేవస్థానములో ఆదివారం మాఘమాసం బహుళ చవితి శంకష్టహర చతుర్థి మరియు హస్తా నక్షత్రం పర్వదినం సందర్భముగా స్వామివారి ఆలయ ఆవరణలో శ్రీ లక్ష్మీ గణపతి హెూమం పూజాకార్యక్రమము అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ సందర్భముగా 120మంది ఉభయదాతలు పాల్గొని పూజలు చేసియున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహ్నధికారి (ఈ.ఓ.) యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు), ఉత్సవ కమిటీ చైర్మన్ సాయన రాజేష్, సభ్యులు పంచుమర్తి శ్రీనివాసరావు, లోయవాసు, విక్కుర్తి పోతురాజు, వీరమాచనేని శైలజ, శలంకాయల లీలాకుమారి, సుశీల లు పాల్గొన్నారు. ఈ యొక్క హెూమం పూజాకార్యక్రమము దేవస్థానం అర్చకులు కపిలవాయి గోపాలశాస్త్రి సోదరులు మరియు మల్లాది గణేష్ శర్మ, జి. రమాకాంత్ శాస్త్రి లు జరిపించి యున్నారు.

## మీ కలల సాకారంకు వారధి "మీ, మా" మన కె.వి.ఆర్ అకాడమీ




వినన్నపేట,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : ఎంబీబీఎస్ చదవాలనే కలలు సహకారం చేసుకునేందుకు ఎడ్యుకేషన్ లోను సౌకర్యంతో రష్యాలో చదువుకునేందుకు వారధిగా మీ మా మన కె.వి.ఆర్ అకాడమీ అందుబాటులో ఉన్నదని ఆ సంస్థ కరస్పాండెంట్ కె.వి.ఆర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. ఇంటర్మీడియట్ బైపీసీ పూర్తి చేసిన విద్యార్థులు నీట్ ఎగ్జాం లో తక్కువ స్కోరు వచ్చిన కూడ ఆ విద్యార్థిని విద్యార్థులు ఎంబిబిఎస్ ఐదున్నర సంవత్సరాల కలలను సాకారం చేసుకునే అవకాశం ఉన్నదని చెప్పారు. రష్యా ఎబ్రాడ్ లో బ్యాంకు లోన్ సౌకర్యంతో ఎంబిబిఎస్ చేసేందుకు ఒక సామాన్యుడు చెల్లించుకునే ఫీజుతో కోర్సు పూర్తి చేసుకునే సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవలసిందిగా కె.వి.ఆర్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 82 47 24 0196 నెంబర్సు సంప్రదించవలసిందిగా ఆయన తెలియజేశారు.

## ఎమ్మెల్యే కొలికపూడికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికిన గోటేటి దంపతులు



విస్సన్నపేట,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి కల్యాణ మహెూత్సవ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుకు ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులు పూర్ణకుంభంతో భారీ స్వాగతం పలికారు. సుగంధారి పరిమళాలు వెదజల్లే పూల జల్లుల మధ్య ఆలయ ప్రాంగణంలో అడుగుపెట్టిన శాసనసభ్యునికి వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా తలపాగా చుట్టగా ఆలయ ధర్మకర్త పూలదండ వేసి ఆహ్వానించారు. శ్రీ సూర్య లక్ష్మీ నారాయణ దేవాలయ ప్రదక్షిణాలతో హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు . అనంతరం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి కల్యాణ కార్యక్రమాలలో భాగంగా శివుడు నవగ్రహాలు అష్టలక్ష్ములు దశావతారాలు తదితర దేవతలకు పూజలు నిర్వహించిన అనంతరం సూర్య లక్ష్మీనారాయణ స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మాట్లాడుతూ ఉషోదయ వేళలలో సుప్రభాత సేవ నిత్య అర్చన కార్యక్రమాలతో పాటు శివ దేవునికి రుద్రాభిషేకం బిల్వార్చన రుద్ర హెూమం పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శ్రీ సూర్య లక్ష్మీనారాయణ స్వామివారి కల్యాణ మహెూత్సవం కార్యక్రమం ముగిసిన తర్వాత 8,000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ అందించడం జరిగిందని సాయం సంధ్య వేళ గ్రామోత్సవం కార్యక్రమంలో భాగంగా స్వామివారిలను గ్రామం నందు ఊరేగింపు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆకట్టుకున్న చిన్నారి "మడకా"



గుడివాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : ఆదివారం ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 10కె రన్ పోటీలలో మడక సత్య ఆదిత్య ప్రసాద్ 4కెం పరుగు పందెంలో, పూర్తిగా కంప్లీట్ చేయడం జరిగింది. ఈ టోర్నమెంట్ మొత్తంలో (4 సంవత్సరాలు) వయస్సులో అతితక్కువ వయస్సుకుడిగా 4కె పూర్తి చేయడం జరిగింది. అందుకుగాను ఈ ఆదిత్య ప్రసాద్ కు ఎన్టీఆర్ స్టేడియం వారు, గౌతమ్ పాఠశాల అధినేత కె.అవినాష్ చేతుల మీదగా ప్రశంసా పత్రం నగదు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ బాలుడిని స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కిలారు రంగా ప్రసాద్, కమిటీ సభ్యులు డా. వంశీ, శ్రీనివాస్ గారు, డా. గోగినేని వెంకట రత్న, డా. మాగంటి శ్రీనివాస్, దొప్పలపూడి రవి, లంక దాసరి ప్రసాద్ రావు అభినందించడం జరిగింది.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి మద్దతుగా ఎమ్మెల్యే రాము ప్రచారం

- ఆలపాటి గెలుపు ఆవశ్యకతను ఉపాధ్యాయులు, పట్టభద్రులకు వివరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



గుడివాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని మాంటిసోరి, టౌన్ హై స్కూల్ తదితర విద్యాసంస్థలకు వెళ్లిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. ప్రథమ ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు వేసి గెలిపించాలంటూ ఉపాధ్యాయులను విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా పట్టభద్రులకు ఆలపాటి రాజా గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. ప్రచార కరపత్రాలను అందచేశారు. ఆలపాటి రాజా లాంటి మంచి వ్యక్తి శాసనమండలిలోకి అడుగుపెడితే.. పెద్దల సభకు మరింత గౌరవం పెరుగుతుందన్నారు. ప్రధానంగా గుడివాడ అభివృద్ధికి ఆయన సహకారం ఉంటుందన్నారు. ప్రజల మంచి కోసం పట్టభద్రులందరూ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు నూకాలమ్మ, టీడీపీ నాయకులు అడుసుమిల్లి శ్రీధర్, మాంటిసోరి స్కూల్ ప్రిన్సిపల్ పద్మావతి, టౌన్ హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాహితీవేత్త, సీనియర్ జర్నలిస్ట్ డిఆర్బీ పుట్టినరోజు..





గుడివాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : తెలుగు భాష వికాస సమితి సమన్వయకర్త, ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ జర్నలిస్ట్ డిఆర్బీ ప్రసాద్ పుట్టినరోజు కార్యక్రమాలు అభిమానులు, సన్నిహితులు, పలువురు పట్టణ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ముందుగా సర్వమత ప్రార్థనలతో మత గురువులు ఆయనకు ఆశీస్సులు అందించారు. అనంతరం సన్నిహితులు ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ ను ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా పలు సేవా, స్వచ్ఛంద సంస్థల పెద్దలు, పలువురు పట్టణ ప్రముఖులు జ్ఞాపికలు, శాలువాలతో సత్కరిస్తూ ప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ రంగాల్లో నిష్ణాతుడైన ప్రసాద్ సమాజ శ్రేయస్సుకు ఎంతో కృషి చేస్తున్నారని స్వచ్ఛంద సంస్థల పెద్దలు పేర్కొన్నారు. ఒకవైపు సమాజ ఉన్నతికి కష్టపడుతూనే, మరోవైపు సమాజంలో రుగ్మతలను పాత్రికేయుడిగా ఎత్తిచూపుతు పాత్రికేయ విలువలను మరింత పెంపొందించేలా ప్రసాద్ ఎంతో కృషి చేస్తున్నారని పట్టణ ప్రముఖులు కొనియాడారు. ప్రసాద్ పుట్టినరోజు కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్, మహిళా వాకర్స్, లయన్స్ క్లబ్ ప్రగతి, మానవతా స్వచ్ఛంద సంస్థ, వాసవి క్లబ్, వాసవి వనిత విదర్భ పూరి సభ్యులు, పలువురు పట్టణ ప్రముఖులు, పలు సామాజిక, స్వచ్ఛంద సంస్థల పెద్దలు, అధికార, అనధికార ప్రముఖులు, ఎన్జీవోస్ అసోసియేషన్ పెద్దలు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అభయాంజనేయస్వామి ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మహెూత్సవం

- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు





మైలవరం,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : మైలవరం పట్టణంలో కొలువుదీరిన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి వారి ధ్వజస్తంభ పునఃప్రతిష్ట మహెూత్సవం సోమవారం నేత్రపర్వంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ధ్వజస్తంభం వద్ద నవధాన్యాలను సమర్పించారు. టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్త కమిటీ సభ్యులతో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే వసంత ఇంటింటి ప్రచారం

- ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెంట పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్న తెదేపా నాయకులు





మైలవరం,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి అఖండ విజయం అందిద్దామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలో శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్థానిక టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలపాటి రాజా కి తొలి ప్రాధాన్యత ఓటును 1 అంకె వేయాలని పట్టభద్రులను కలిసి కరపత్రాలు అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ బలపరిచిన ఆలపాటి రాజా మంచి వ్యక్తిత్వం కలిగిన నేత అన్నారు. మాజీమంత్రిగా ఆయన ఎన్నో విశిష్ట సేవలను అందించారన్నారు. ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పడానికి ఆయన విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కృషి చేశారని తెలిపారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగ యువత కు ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్, SEEDAP ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగు లకు పెట్టిన రూ.519 కోట్ల జీపీయఫ్ బకాయిలు విడుద ల చేసిందన్నారు. విద్యారంగంలో అల్లకల్లోలం సృష్టించిన జీఓ-117 రద్దు చేశారన్నారు. ఉపాధ్యాయు లపై యాప్ భారాన్ని తగ్గించారని వెల్లడించారు. పట్టభద్రులంతా ఆలపాటి రాజా కి తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం మండల తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్, మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్పర్సన్ చారుగుండ్ల ప్రసాద్, గ్రామ సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి




అమలాపురం,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా విధులు సక్రమంగా నిర్వ హించాలని మాస్టర్ ట్రైనీ మండపేట తహశీల్దారు తేజేశ్వరరావు ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల శాసనమండలి పట్టభ ద్రుల ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించి కొత్తపేట, రామచంద్రపురం డివిజన్లోని 50 పోలింగ్ కేంద్రాల పోలింగ్ సిబ్బందికి సోమవారం మధ్యాహ్నం ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం స్థానిక గోదావరి భవన్ నందు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను నిష్పక్ష పాతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించి విజయ వంతంచే యాలన్నారు. శిక్షణా తరగతుల్లో ఓటు వేసే విధానంపై, పోలింగ్ సిబ్బంది నియామకం, పోలింగ్ మెటీరియల్స్, ముఖ్యమైన ఎన్నికల సామాగ్రి తనిఖీ, పోలింగ్ కేంద్రానికి చేరిన వెంటనే చేయాల్సిన విధులు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, పీఓలు ఏపీవోలు ఇతర పోలింగ్ సిబ్బంది హాజరయ్యారు

## మహిళా సంఘం, గుడివాడ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణి..




గుడివాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : సోమవారం స్థానిక మహిళా సంఘం, గుడివాడ వారి ఆధ్వర్యంలో పూర్ అండ్ మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆల్ ఇండియా విమెన్ కాన్ఫరెన్స్ న్యూ ఢిల్లీ వారి సౌజన్యంతో మహిళా సంఘం గుడివాడ వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ చదివే పూర్ అండ్ మెరిట్ విద్యార్థినులకు ఒక్కొక్కరికి 12 ,000 రూపాయల చొప్పున ఐదుగురు విద్యార్థులకు 60,000 రూపాయలు సోమవారం మాంటిస్సోరి స్కూల్ నందు అందజేసినట్లు ఏఐడబ్ల్యుసి స్టాండింగ్ కమిటీ మెంబర్, మహిళా సంఘం జాయింట్ సెక్రెటరీ గుడివాడ దండమూడి జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వి లక్ష్మి సెక్రెటరీ వి శారద. వైస్ ప్రెసిడెంట్ సంధ్య జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి, మెంబర్ జయవేణి మిగిలిన సభ్యులు మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హెడ్ మిస్ట్రెస్ పద్మావతి లు పాల్గొని మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని విద్యార్థినీలను అభినందించడం జరిగింది.

## శ్రీ తిరుపతమ్మ గోశాల లోని గో - సంరక్షణ కు రు.10 వేల 116/- విరాళం



పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థాన గోశాల లోని గో సంరక్షణ కు పెనమలూరు కు చెందిన దైవాల కోటేశ్వరమ్మ మరియు శైలజ లు రూ.10,116 (పదివేల నూట పదహారు రూపాయలు) విరాళంగా సోమవారం ఆలయ అధికారులకు అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి, ఆశీర్వచనం చేసి, శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది....

## అన్నదానం కు 10, వేలు విరాళం



పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం లో జరుగు అన్నదానం కు గుంటూరు వాస్తవ్యులు షేక్ కరిముల్లా అన్నదానమునకు రూ. 10,000 (పది వేల రూపాయలు) విరాళంగా సోమవారం ఆలయ అధికారులకు అందజేయడం జరిగింది. వారికి దేవస్థానం తరుపున దర్శనం కల్పించి ఆశీర్వచనం చేసి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందించడం జరిగినది...

## నూతన వధు వరులను ఆశీర్వదించిన వేల్పుల



పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : పెనుగంచిప్రోలు గ్రామస్తులు నంచర్ల గోపాలరావు, మంజుల కుమారుడు సాయి తరుణ్-రమ ప్రసన్నల వివాహ మహెూత్సవానికి రాష్ట్ర వైయస్సార్ పార్టీ అధికార ప్రతినిధి, రాష్ట్ర నెట్ క్యాప్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేల్పుల రవికుమార్ హాజరై వధువరులను ఆశీర్వదించారు.

## బీసీ చైతన్య సంఘం ప్రధాన కార్యదర్శిగా రావులకొల్లు



గుడివాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ బీ.సీ. చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడ -ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత రాష్ట్ర బీ.సీ. చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షురాలుగా వేములపల్లి బేబీరాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా అగస్తి ఆదివిష్ణు, అధికార ప్రతినిధిగా షేక్ సయ్యద్, రాష్ట్ర నాయకులుగా నైనవరపు శేషుబాబు, బోయిన సోమశేఖర్, దొండపాటి వెంకట కృష్ణారావు లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రావులకొల్లు మాట్లాడుతూ బీ.సీ డిక్లరేషన్‌తో పాటు చట్టసభలు, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, సుప్రీం, హైకోర్టుల్లో జడ్జిల పోస్టుల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

## ప్రారంభోత్సవానికి ముస్తాబైన బీసీ కమ్యూనిటి హాల్



వీరుల పాడు,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) : కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి నాలుగు నెలలు గడవక ముందే ఎలక్షన్ లో ఇచ్చిన మాటకు కట్టుబడి సొంత నిధులతో బీసీ కమ్యూనిటి హాల్ ను త్వరితగతిన పూర్తి చేయటం తో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కి, ఎంపీ కేశినేని శివనాథ్ కి గ్రామ నాయకులు కాపా రాంబాబు కి బీసీ కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.

## మహోన్నతమైన నేతలకు సిమెంటు సంచులతో ముసుగు....



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం పెనుగంచిప్రోలు గ్రామంలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గ ఎన్నికల కోడ్ ఉన్నందున దివంగత మాజీ ప్రధాని రాహుల్ గాంధీకి మరియు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు, కాంస్య విగ్రహానికి సిమెంటు సంచులతో తలపాగాలను మూసివేసిన్నా రు, కానీ ఎన్నికల కోడ్ నిబంధన ప్రకారం విగ్రహాలకు క్లాత్ తో చుట్టాల ని ఉన్నది కానీ మన అధికారులు ఒక అడుగు ముందుకేసి క్లాత్ బదులు సిమెంటు సంచులను వాడిన్నా రు,మహోన్నతమైన నేతలను ఇలాగేనా మనం గౌరవించుకునేది. కనుక అధికారులు వెంటనే సిమెంటు సంచుల స్థానంలో క్లాత్ తో ముసుగు వేయాలని పెనుగంచి మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు ప్రభుత్వ అధికారులను కోరిన్నారు.

## బూచేపల్లి కి కృతజ్ఞతలు తెలియజేసిన రామకృష్ణ



**ఒంగోలు,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షునిగా ఒంగోలు మండలం ఉలిచి గ్రామానికి చెందిన చుంచు రామకృష్ణ ను నియామకం చేశారు. ఈ సందర్భంగా చీమకుర్తి లో జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ని వారి నివాసం లో కలిసి చుంచు రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేసారు, ఆయన తో పాటు రాష్ట్ర బీసీ నాయకులు బొట్లా రామారావు , జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు బొట్లా సుబ్బారావు , జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి కమ్మ సురేష్, జిల్లా నాయకులు తొట్టెంపూడి సురేష్, జిల్లా బీసీ నాయకులు కుట్టుబోయిన కోటి, ఫణిదపు సుధాకర్, సురేష్, ఉలిచి సర్పంచ్ మంచు మురళి, ఎంపీటీసీ పాలేటి శ్రీను, కరవది సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, మన్నే శ్రీను, ఐటీ వింగ్ మహేష్, మదన్ చక్రపాణి, శేషయ్య, సుధాకర్ లు ఉన్నారు.

## పట్టభద్రుల మద్దతుతో కూటమి అభ్యర్థి రాజశేఖరం విజయం ఖాయం

● ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** విజ్ఞులైన పట్టభద్రుల మద్దతుతో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం విజయం ఖాయమని కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు.సోమవారం ఎమ్మెల్యే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పలు కార్యాలయాల నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరంను బలపరచాలని కోరుతూ కరపత్రాలను అందించి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పట్టభద్రుల ఓట్లును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని రంగాలను అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో కృషి చేస్తున్నారని, విద్యావంతులు మేధావి వర్గాలు సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ఇచ్చారని,అదే ఒరవడిని ఉమ్మడి ఉభయ గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొనసాగించాలని కోరారు.నిరుద్యోగ నిర్మూలన,విద్యారంగం పటిష్టత,ఉద్యోగ అవకా శాలు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి పట్టభద్రులంతా అండగా ఉండాలని కోరారు.ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా తమ విలువైన ఓటును ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు,గదుల సాయిబాబా,ఒమ్మి బాలాజీ,తుమ్మల రమేష్, చింతలపూడి రవి,పసుపులేటి వెంకటేశ్వరరావు, కోనాడ ప్రకాష్, అమ లకంటి బలరాం, పొంగా బుజ్జి, బంగారు సత్య నారాయణ, కోడూరు పెద్ద, తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూలు విద్యార్థులకు అల్పాహారానికి సరుకులు అందజేత



**పెడన,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** గూడూరు మండలం మల్లవోలు హై స్కూల్ నందు సుమారు 130 మంది పదవ తరగతి విద్యార్థులు చదువుతున్నారు వీరికి ఉపాధ్యాయులు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు వీరికి సాయంత్రం పూట అల్పాహారం మల్లవోలు కి చెందిన జనసైనికులు 10వ తరగతి పరీక్షలు వరకు అల్పాహారానికి సరిపడా సరుకులు సోమవారం హై స్కూల్ నందు ఉపాధ్యాయులకు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ ముద్దినేని వెంకటేశ్వరరావు కునప రెడ్డి పాండురంగారావు కోలా వాసు ప్రత్తిపాటి సుధా ప్రత్తిపాటి స్వామి తుమ్మలగుంట ప్రసన్న హై స్కూల్ కి చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మచిలీపట్నం నుంచి తిరుపతికి రైలు ఏర్పాటు అవసరం

● ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేసిన బూరగడ్డ శ్రీనాథ్



**పెడన,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** మచిలీపట్నం నుంచి తిరుపతి వరకు రైలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని కృష్ణాజిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ అన్నారు. ఈ మేరకు ఆయన ప్రధానమంత్రి మోడీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు జిల్లా కేంద్రమైన మచిలీపట్నం నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతికి రైలు సౌకర్యం కోసం ప్రధానమంత్రి కార్యాలయానికి లేఖ సమర్పించనున్నారు.ఆ లేఖను వారు విజయవాడలో ఉన్న రైల్వే అధికారులకి పంపించినారు. ఆ రైలు మార్గాన్ని అరుణాచలం వరకు పొడిగించమని జిల్లా అధ్యక్షులు శ్రీనాద్ ఆ లేఖలో కోరడమైనది. జిల్లా కార్యవర్గము త్వరలో ఒక తేదీని ఖరారు చేసి విజయవాడలో ఉన్న రైల్వే అధికారులకు వ్యక్తిగతంగా ఈ లేఖను అందజే అందజేస్తామన్నారు.ఆ తేదీని త్వరలో అందరికీ తెలియపరుస్తామని బూరగడ్డ తెలిపారు.పరిషత్ చేసే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి అని డా.శ్రీనాద్ కోరారు.

## ఐదుగుళ్లపల్లిలో కాగిత ఎన్నికల ప్రచారం



**పెడన,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం ఐదుగుళ్లపల్లి గ్రామంలో పట్టభద్రులను కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చెప్పారు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసన మండలికి పంపాలని కాగిత కోరారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ పోతన లక్ష్మీ స్వామి నాయుడు కుటమి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు షాపుల తాత్కాలిక అద్దె బహిరంగ వేలంలో సుమారు లక్ష రూపాయలు రాబడి



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం వద్ద వాహన పార్కింగ్ తాత్కాలిక షాపుల అద్దె వసూల్ నిమిత్తం బహిరంగ వేలం రాబడిరూ90,500/- (కృత్తివెన్ను) స్థానిక గుడి దిబ్బలో కొలువై ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు ఈనెల 25వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించుటకుగాను దర్శనార్థం వచ్చే భక్తుల వాహన పార్కింగ్ మరియు తాత్కాలిక షాపుల అద్దె వసూలు లైసెన్స్ టెండర్( కం) బహిరంగ వేలంసోమవారం మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీ స్వామివారి ఆలయం వద్ద శ కే శ్రీనివాసరావు తనిఖీదారు దేవాదాయ ధర్మాదాయ శాఖ మచిలీపట్నం వారి పర్యవేక్షణలో ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు నిర్వహణలో నిర్వహించిన వాహన పార్కింగ్ లైసెన్స్ నిమిత్తం రు 38,500/-కు నీలిపూడి కీ చెందిన రాయపరెడ్డి శ్రీనివాసరావు తాత్కాలిక షాపుల అద్దె వసూలు నిమిత్తం పుప్పాల సత్యనారాయణ రూ 52,000/- కు హెచ్చు పాట పాడి ఉన్నారు .ఆసక్తి గలవారు తగిన ధరావత్తో హాజరు కావలసినదిగా ఒక ప్రకటనలో ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు

## 15వేల రూపాయల పెన్షన్ దారుల వెరిఫికేషన్ లో డాక్టర్ల బృందం



**కృత్తివెన్ను,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** కృతివెన్ను మండల పరిధి లోని 15,000 పెన్షన్లు తీసుకునేవారిని వెరిఫికేషన్ లో భాగంగా గుంటూరు నుంచి డాక్టర్ల బృందం మరియు మండలం నుంచి ఒక వైద్యాధికారి మండలం లో పర్యటించింది . మండలం లో వివిధ గ్రామాలలో ఉన్న పెన్షనర్ లను బెడ్రిడెన్ పేషెంట్స్ పైరాలసిస్ పేషెంట్స్ ఆక్సిడెంట్ వల్ల బెడ్ మీద ఉన్నటువంటి పేషంట్స్ ను అదే రీతిగా15,000 తీసుకునే 14 మందిని వెరిఫికేషన్ చేసామని డాక్టర్ల బృందం ఒక ప్రకటనలో తెలిపారు ఇందులో పీహెచ్ సీ సూపెర్వైసరీ స్టాఫ్ సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీస్ ఏ ఎన్ ఎం లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు .

## మొక్కలు నాటిన మండల అధికారులు



**విస్సన్నపేట,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాంగణంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి ఎంపీడీవో చిన్న రాట్నాలు తదిత రులు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావొద్దు





**హనుమాన్ జంక్షన్,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** విద్యార్థులు చెడువ్యసనాలకు బానిసలై తమ బంగారు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అల్లూరి సీతారామరాజు జిల్లా, డొంకరాయి సబ్ ఇన్స్పెక్టర్ టి. శివకుమార్ హితవు పలికారు. సాయి క్రియేషన్స్ గన్నవరం ఆధ్వర్యంలో బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలోని ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర పరీక్ష సామాగ్రిని సోమవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శివకుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు సోషల్ మీడియా ప్రభావంతో చెడు అలవాట్లకు బానిసలు అయితే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందన్నారు. ఆడపిల్లలను వేధించటం, ముత్తు పదార్థాలు సేవించడం లాంటి సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడితే పోలీస్ కేసుల్లో ఇరుక్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఒక్కసారి పోలీసుల క్రిమినల్ రికార్డుల పేరు నమోదు అయితే అది జీవితాంతం వేటాడుతుందని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గతంలో తాము చదువుకున్నప్పటికీ ఇప్పటికీ పోల్చి చూస్తే విపరీతమైన పోటీ ఏర్పడిందని చిన్న చిన్న ప్రభుత్వ ఉద్యోగాలకు ఉన్నత విద్యావంతుల పోటీపడుతున్నారని తెలిపారు. విద్యార్థులు చదువు పైనే దృష్టి కేంద్రీకరించి మంచి మార్కులు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథి ఏపియూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు, షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ తాను కూడా ఈ పాఠశాలలోనే చదువుకున్నట్లు గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు పరీక్షల పూర్తయ్యే వరకు సెల్ ఫోన్ కి దూరంగా ఉంటూ పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని తద్వారా పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివిస్తున్నారని వారి కష్టాన్ని గుర్తు ఎరిగి విద్యార్థులు చదువుకుని తల్లిదండ్రుల ఆకాంక్షల నెరవేర్చాలని సూచించారు. తాము ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందిస్తున్నామని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన ఎస్ఎస్ క్రియేషన్స్ అధినేత డీజీఎం సాయికుమార్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఫొటోగ్రఫీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు అందుకున్న సాయికుమార్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించడం సంతోషకరమని ఈ పాఠశాల విద్యార్థులు సైతం జీవితంలో స్థిరపడిన తర్వాత పాఠశాల అభివృద్ధికి సాయపడాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో పదవ తరగతి ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థికి వెయ్యి రూపాయల నగదు పురస్కారం ఇస్తానని ప్రకటించారు. ఉదయ తార పత్రిక ఎడిటర్ ధనియాల అప్పారావు మాట్లాడుతూ తాము కూడా మధ్య తరగతి నుంచి వచ్చిన వారమేనని పేద మధ్యతరగతి విద్యార్థులకు కష్టాలు తమకు తెలసన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థానాల్లో ఉండాలని దీవించారు. విద్యార్థులకు, పాఠశాలకు ఏ అవసరం వచ్చినా సాయం చేసేందుకు ముందు ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పాఠశాలలో స్పోర్ట్స్ లో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తానని సభాముఖంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నల్లగంచు రామకృష్ణ, కొలుసు వాసు, పాఠశాల హెచ్ఎం దుర్గాప్రసాద్, పాఠశాల ఉపాపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఎస్.పద్మ,ఏ.ఉషా కుమారి,కే.తాత బాబు,పిడి.జి. ఎన్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాగ్దేవి స్కూల్ కు గురు బ్రహ్మ అవార్డు



**అమలాపురం,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** విద్యా రంగంలోని ప్రారంభం నుండే విశేషమైన ప్రగతిని, విలక్షణ విజయాలను సాధిస్తున్న అమలాపురం స్థానిక శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూలును ,సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు మరొకమారు గురుబ్రహ్మ అవార్డుతో సత్కరించారు.సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన పోటీ పరీక్షలలో 8వ తరగతి విద్యార్థిని మల్లాడి రేణు శ్రీ స్టేట్ ఫస్టు ర్యాంకును,4వ తరగతి విద్యార్థి టి.హర్ష ప్రభవ్ డిస్ట్రిక్ట్ ఫస్ట్ ర్యాంకును,6వ తరగతి విద్యార్థి, బి.మణికంఠ షణ్ముఖ వర్మ డిస్ట్రిక్ట్ సెకెండ్ ర్యాంకును సాధించారు. హైదరాబాద్ నాంపల్లి లలిత కళా తోరణంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రముఖ సినీ నటుడు రావురమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఎండి లయన్.వై.కిరణ్ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమలాపురం శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ శ్రీ పరసా భరత్ గురు బ్రహ్మ అవార్డును ముఖ్య అతిథుల చేతులమీదుగా అందజేసారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు భరత్ అభినందించారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ శ్రీ వాగ్దేవి స్కూల్ ప్రారంభించిన మూడు వసంతాలలోనే ఎన్నో అద్భుతమైన విజయాల్ని,అత్యుత్తమ ఫలితాల్ని సాధిస్తున్న క్రమంలో రెండు సార్లు గురుబ్రహ్మ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందదాయకమైన విషయమని అన్నారు. ర్యాంకులు సాధించిన శ్రీ వాగ్దేవి విద్యార్థులకు,బహుమతులు, ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను ముఖ్యతిథుల చేతులమీదుగా అందజేశారు..ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రిష్ఠి శ్రీరామచంద్రమూర్తి హెచ్.యమ్.పిచ్చిక సుబ్రహ్మణ్యం విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో శ్రీ వాగ్దేవి స్కూల్ మరిన్ని ఘనవిజయాలు సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు

● 1994 టెన్త్ క్లాస్ ఎంజీహెచ్ హైస్కూల్ విద్యార్థులు



**నందిగామ,ఫిబ్రవరి 17 (వార్తాప్రభ) :** ఊబకాయంతో కాళ్లల్లో చెడు ద్రవం చేరి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమైన మైలవరపు అరవింద్ ను చిన్ననాటి స్నేహితులు ఆదుకుని స్నేహం యొక్క విలువలను ప్రపంచానికి చాటి చెప్పారు. సేకరించిన వివరాల మేరకు పట్టణానికి చెందిన మైలవరపు అరవింద్ కు భార్య ఇద్దరు పిల్లలు భారీగాయంతో అనారోగ్యానికి పాలైన అరవింద్ చికిత్స చేయించుకునే స్తోమత లేక మంచానికే పరిమితమైన విషయాన్ని తెలుసుకున్న ఆయన పదవ తరగతి స్నేహితులు ఆపన్న హస్తాన్ని అందజేశారు ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నాడు పదవతరగతి కలిసి చదువుకున్న తన స్నేహితులు నన్ను గుర్తు పెట్టుకుని నా ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపించి 35 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసినందుకు వారిని మనసుకు హత్తుకున్నారు.1994- 95 వ సంవత్సరంలో స్థానిక మహాత్మా గాంధీజీ హరిజన హై స్కూల్ 1994 లో పదవ తరగతి వరకు చదువుకున్న చిన్ననాటి స్నేహితులు అరవింద్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని స్నేహం అంటే ఇలా ఉంటుందని అతని ఇంటికి వచ్చి మేమున్నాం అంటూ ధైర్యం చెప్పి మేమున్నామంటూ సోమవారం చేయూతనందించటంతో అరవింద్ కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం టెన్త్ క్లాస్ బ్యాచ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం నాయకులు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో ఆర్య వైశ్యులు చేసిన ఆర్థిక సహాయం చాలా పెద్ద సహాయం అని సాయిబాబుకు మరియు వాసవి ఆరోగ్య సేవ సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.


**మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి, కృష్ణా, గుడివాడ కోర్టులో**

I.D.O.P. No. 125/2023 (old)
I.D.O.P. No. 44/2023 (New)

Between :-
Madasu Siva kumari @ Dara Sarada ------- Pettioner
And
Dara Mariyanna Babu ------- Respondent

దారా మరియన్న బాబు, S/o గాబ్రియేలే C/o బండ్ల సాంబయ్య, డోర్ నెం. 6 -152/1, R/o కంతేరు, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా

పై నెంబరు I.D.O.P లో మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టు వారు నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ఇవ్వడమైనది. కావున పై I.D.O.P నెంబరు లో మీరు వాయిదా రోజున ది. 27.03.2025 వ తేదీ ఉదయం గం. 10.30. నిలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు సదరు పై I.D.O.P తీర్మానము చేయబడునని ఇందు మూలముగా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా : 27 .03 .2025

ఇట్లు
ఎన్.ప్రభాకరరావు, B.Com., B.L.,
కె.రజని, B.A., B.L.,
అడ్వకేట్స్
డోర్ నెం. 8/276-1, శ్రీరామపురం, గుడివాడ. సెల్ నెం. 9441819999



**మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టు, విజయవాడ**

ఒ.యస్. 284/2014
ఐ.ఎ : 113/2024

వైట్ల సూరిబాబు
వర్సెస్
1. రాచమళ్ళ సుబ్బమ్మ అనే వెంకట సుబ్బమ్మ
2. రాచమళ్ళ గోపాలకృష్ణ
3. రాచమళ్ళ రాణి
4. రాచమళ్ళ ఉమామహేశ్వరరావు
ఎల్.ఐ.జి 34, ఎ.పి.ఐ.ఐ.సి కాలనీ, పోస్టాఫీసు రోడ్డు, ఆటోనగర్, విజయవాడ

పై నెంబరు గల ప్రొసీడింగ్స్ వాదిగారు ఫైనల్ డిక్రీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా ప్రతి వాదులకు నోటీసు యివ్వమని శ్రీ కోర్టు వారు వుత్తర్వులు యిచ్చి యుండగా ప్రతివాదులు తిప్పి పంపుచున్నందున పేపరు ప్రకటన ద్వారా నోటీసు యిచ్చుటకు శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన యివ్వడమైనది. ప్రతి వాదులకు యేమైనా అభ్యంతర ములు వున్నచో వాయిదా రోజున అనగా తేది 10.3.2025 వుదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి యెదుట స్వయముగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై తెలుపు కొనగలరనియూ, హాజరు కానిచో ప్రతివాదులు పరోక్షముగా వాదనలు విని తీర్పు యివ్వబడునని యిందుమూలముగా ప్రతివాదులకు తెలియపరచడమైనది.

ఇట్లు :
వేముల హజరత్తయ్యగుప్తా
వాది తరుపు న్యాయవాది
స్వామి వీధి, గాంధీ నగరం, విజయవాడ -3
సెల్ : 9848122167

విజయవాడ.
తేది : 15.02.2025



**గ్రామ పంచాయితీ కార్యాలయం - పెనుగంచిప్రోలు**

**పెనుగంచిప్రోలు మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా**

**టెండరు ప్రకటన**

తేది : 17.02.2025

యన్.టి.ఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్ట్ పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు (అనగా ది:01-04-2025 నుండి 31-03-2026 వరకు) సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు ది : 25-02-2025 ఉదయం 11.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరు దార్ల సమక్షములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు తెరవబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని పేరు | వ్యక్తుల సంఖ్య | టెండరు ధరావత్తు మొత్తం |
|---|---|---|---|
| 1. | స్వీపరు | 30 | రూ.1000/- |
| 2. | ఎలక్ట్రిషన్ | 2 | రూ.1000/- |
| 3. | ట్రాక్టర్ డ్రైవర్ | 6 | రూ.1000/- |
| 4. | ట్యాంక్ ఆపరేటర్ | 3 | రూ.1000/- |
| 5. | పైప్ లైన్ ఫిట్టర్ | 2 | రూ.1000/- |

**గమనిక :-** గతములో పనిచేసిన వారికి ప్రాదాన్యత ఇవ్వబడును. ట్రాక్టర్ డ్రైవర్లు టి & టి లైసెన్సు కలిగి యుండవలెను. గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును. టెండర్లును స్వీకరించుట, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయతీ సెక్రటరీ గారికి అదికారము కలదు. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడదు.

సం/- శ్రీమతి వేల్పుల పద్మకుమారి
సర్పంచ్
గ్రామ పంచాయితీ, పెనుగంచిప్రోలు

సం/- జి.శ్యాం కుమార్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, పెనుగంచిప్రోలు


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188